VISALAANDHRA VIJAYAWADA—Phone No 375

రిజిష్టర్డు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

విశాలాంధ్ర

సంపుటి 2 * విజయవాడ మంగళవారం; జనవరి 5; 1954 * సంచిక 290

ప్రకాశంగారి పుత్రప్రేమ!

రు. 500 జీతంపై తన ఆంతరంగిక కార్యదర్శిగా కుమారుని నియామకం

కర్నూలు, జనవరి 4

ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారికి ఆంతరంగిక కార్యదర్శిగా ఆయన కుమారుడు టంగుటూరి మానుమంతరావుగారిని నేడు బస 11 నుంచి నియమించినట్లు తెలుస్తోంది. ఈ నియామకానికి నెలకు రూ. 500 చొప్పున జీతం నిర్ణయించబడింది.

"ఫర్ ఎ లాస్టింగ్ పీస్ - ఫర్ ఎ పీపుల్సు డెమోక్రసీ"

[ప్రపంచంలోని 19 భాషలలో ప్రతివారం వెలువడే కొమిన్‌ఫారం పత్రిక]

ఇంగ్లీషు. ప్రతి సంకలనం చందా 4 రూపాయలు మాత్రమే.

ఈ క్రింది అడ్రసుకు చందా పంపితే ఖరారు బుకింగ్ పట్టణం నుండి మీకు పోస్టు చేయబడుతుంది.

పీపుల్సు పబ్లిషింగ్ హౌస్ లిమిటెడ్, బొంబాయి - 4

ఆంధ్ర మంత్రివర్గాన్నుండి శ్రీ గౌతు లచ్చన్నగారి రాజీనామా

రాజధాని సమస్యపై తమ పార్టీ తీర్మానానికి కట్టుబడి వుండాలంటే వేరుమార్గంలేదని స్పష్టీకరణ

"కమ్యూనిజాన్ని నాశనం చేయడం ప్రపంచంలో ఎవ్వరికీ తరంకాదు"

రెండు లక్షల ప్రజల సమక్షాన శ్రీ అజయ ఘోష్ ఉద్ఘాటన

కాంగ్రెసు ప్రభుత్వాలస్థానే ఐక్య ప్రజాతంత్ర ప్రభుత్వాల స్థాపనావశ్యకతపై వివరణ

మధుర, జనవరి 3

"కమ్యూనిజాన్ని ఈ ప్రపంచంలో నాశనం చేయడం ఎవ్వరితరంకాదు. కమ్యూనిజానికి బలం ప్రజలనుండే వస్తుంది. ప్రజలను నాశనం చేయడం ఎలా సాధ్యంకాదో అలాగే కమ్యూనిజాన్ని నాశనం చేయడం ఎవ్వరికీ సాధ్యంకాదు" అని నేడు కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ కుమార్ ఘోష్ ఉద్ఘాటించారు.

భారత కమ్యూనిస్టుపార్టీ కృతీయ మహాసభ నేడు మొదలిన సందర్భంలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.

బహిరంగసభకు రెండు లక్షలకు పైగా ప్రజలు వచ్చారు. సభకు ముందు మైలు పొడవున్న పెద్ద ఊరేగింపు జరిగింది. ఊరేగింపు కార్మికవాడ నుండి ప్రారంభమైంది. ఊరేగింపులో పాల్గొనేందుకూ, బహిరంగ సభకు హాజరయ్యేందుకు యాత్రలుగా చుట్టుపట్ల అనేక ప్రాంతాలనుండి రైతులు కార్మికులు ఎగ్రెడాలతో, నినాదాలతో ఈనాడే ఉదయమునుండి ప్రవాహంగా వచ్చారు. ఊరేగింపు వడివడిగా బజార్లంటినీ దక్కగా అలంకరించారు.

బహిరంగసభ టపాకాయ మోతలతో ఆటల మైదానంలో జరిగింది. సభలో బ్రిటిష్ కమ్యూనిస్టు కార్యదర్శి హారీపాలిట్, సిలోన్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి డాక్టర్ యస్. ఎ. విక్రమసింగ్, భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్, తమిళనాడు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. రామమూర్తిగార్లు ప్రసంగించారు.

చరిత్ర పాఠాలు తెలుసుకోవడం అవసరం

హారీపాలిట్, విక్రమసింగ్‌గార్లు తమ తమ దేశాలలోని భారత ప్రజలకు కూడా శాంతిసందేశం తెలుపుతూ మాట్లాడిన తరువాత శ్రీ అజయఘోష్ ప్రసంగిస్తూ కమ్యూనిస్టులు తన ప్రధాన శత్రువులని మద్రాసు ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను ప్రస్తావించి యిలా అన్నారు:

కమ్యూనిజాన్ని నాశనం చేయడం ఈ ప్రపంచంలో ఎవ్వరి తరమూకాదు. ప్రజలను నాశనం చేయడం ఎలా సాధ్యంకాదో ప్రజలనుంటికెట్టుకొంటూ ప్రజలనుండి తమ బలాన్ని పెంపొందించుకొనే కమ్యూనిస్టుపార్టీనుకూడా నాశనం చేయడం సాధ్యం కాదన్న తరుణపత్యాన్ని పాలక ప్రభుత్వం అవసరం. నాశనం చేస్తామని బెదరించడంలో రాజగోపాలాచారి మొదటివారు కాదు. ఇంతకుముందు చరిత్రలో చాలమంది ఇలా బెదరించిన వారున్నారు. వారిగతి ఏమైనదో చరిత్రనుండి వారు తేలిగ్గా తెలుసుకోవచ్చు.

ఆతరువాత అజయఘోష్ దేశంలోని పరిస్థితులనుగురించి మాట్లాడుతూ కాంగ్రెసు నేడు బలహీనపడిపోయిందనీ, ప్రజల అవసరాలను అది తీర్చలేని స్థితిలో కడిపోయిందంటూ యిలా అన్నారు:

ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యం

కాంగ్రెసు పరిపాలనకు వేరుమందం కటూ తీవ్రమైన ప్రతికూలత ఏర్పడుతున్నది. కాంగ్రెసు ప్రభుత్వ విధానాలు, చర్యలకు కాంగ్రెసుపాదులు బహిరంగ తటస్థతిరేకతను తెలుపుతున్నారు. దీనినిబట్టే వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెసు ప్రభుత్వాలపట్ల అత్యధిక మెజారిటీ ప్రజలకు విశ్వాసం లేదని స్పష్టమవుతోంది.

అందువల్లనే కమ్యూనిస్టు పార్టీ కృతీయమహాసభ ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వాలను గద్దెదించి వాటి స్థానే ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే ఐక్య ప్రజాతంత్ర ప్రభుత్వాలను నెలకొల్పడం అవసరమని తీర్మానించింది. ఇది సాధించగల అవకాశమేనని కమ్యూనిస్టుపార్టీ పూర్తిగా విశ్వసిస్తోంది.

ఇందుకు నేడు ప్రజలలో ఉన్న రాజకీయ చైతన్యం, జాతీయ కనీస సంపాదనకున్న ఐక్యతే ప్రజల నిదర్శనం. ఐక్య ప్రజాతంత్ర ప్రభుత్వాలు ఏర్పడినంతకాలం ప్రజల పరిస్థితి అభివృద్ధి చేయడం ఏ మాత్రం సాధ్యం కాదు.

ప్రజాతంత్ర శక్తుల మధ్య ఐక్యత అవసరం

అయితే నేడు కాంగ్రెసును వ్యతిరేకించుతున్న ప్రజాతంత్ర శక్తులన్నీ

(మిగతా 2 వ పేజీలో)

అణుశక్తిపై రష్యాతో చర్చలకు అమెరికా సన్నాహాలు

వాషింగ్టన్, జనవరి 3

మాస్కోలోని అమెరికన్ రాయబారి ఛార్లస్ బోహ్లెన్ ఇటీవల సోవియట్ విదేశాంగ మంత్రి మాలాటావ్‌ని కలుసుకున్నాడని ఇక్కడి రాజకీయ వర్గాలవల్ల తెలుస్తున్నది.

అణుశక్తి నిధి, కంట్రోలు విషయమై అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ చేసిన సూచనను గురించి అమెరికాతో సమాలోచనలు జరిపేందుకు సోవియటు సిద్ధంగావున్నదని మాలాటావ్ డిసెంబరు 21న ప్రకటించాడు. అణు ఆయుధాలను పూర్తిగా నిషేధించి, అంతరాజ్యాల సాయుధ బలాలను తగ్గించుకొనేటట్లు ఇలాంటి చర్చలవల్ల ప్రయోజనం ఉండవనికూడా స్పష్టంచేశాడు.

ఈ సంప్రతింపులను ప్రారంభించేందుకు సన్నాహాలను గురించి మాట్లాడేందుకే బోహ్లెన్ మాలాటావ్‌ని కలుసుకున్నాడని ఇక్కడి రాజకీయ వర్గాల వారనుకుంటున్నారు. సోవియటులతో జరిగే ఈ సంప్రతింపులను గురించి బ్రిటనుకు, తదితర 'అటం మిత్రరాజ్యాలకు', అమెరికా ప్రభుత్వం ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉండేందుకు నిశ్చయించింది.

నూతన పరిస్థితిని చర్చించడానికి మంత్రివర్గ అత్యవసర సమావేశం

["విశాలాంధ్ర" విశేషం]

కర్నూలు, జనవరి 4

ఆంధ్ర మంత్రివర్గంలో కృషీకార్ లోక్‌పార్టీ ప్రతినిధి, వ్యవసాయ మంత్రి అయిన శ్రీ గౌతు లచ్చన్నగారు నేడు తమ మంత్రి పదవికి రాజీనామా ఇచ్చారు. రాజధాని సమస్యపై అఖిలభారత కృషీకార్ లోక్‌పార్టీవారు చేసిన తీర్మానానికి తాను కట్టుబడి వుండే నిమిత్తం ప్రస్తుత పరిస్థితులలో ఇంతకన్న వేరుమార్గంలేదని ఆయన అన్నారు.

శ్రీ లచ్చన్నగారి రాజీనామా వార్త వినగానే మంచిది అని కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు వ్యాఖ్యానించారు.

అచ్చన్నగారు మంత్రివర్గం నుండి రాజీనామా యివ్వడం మంచిదే అయిందనీ, కృషీకార్ లోక్‌పార్టీ నాయకులు రాజధానిని విజయవాడ - గుంటూరులకు మార్చాలనే విషయంలో దృఢ నిశ్చయులై యున్నందుకు వారితో మనమంతా అభినందిస్తున్నాము. ఆంధ్ర రాజధాని విజయవాడ - గుంటూరులకు మారేటట్లు కమ్యూనిస్టుపార్టీ కనక శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తుందని అభినందిస్తున్నాము. అన్నారు.

మంత్రివర్గం చర్చలు

నిన్న రాత్రి ఆంధ్ర మంత్రివర్గ సభ్యులు ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి బసలో సమావేశమై లచ్చన్నగారి వైఖరిని గురించి బాగా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.

రాజధాని సమస్యపై తటస్థంగా వుండవచ్చునని గత శాసనసభ సమావేశంలో గౌతు లచ్చన్నగారికి ఇచ్చిన అభిప్రాయం ఒక అధికారం కాదని మంత్రివర్గం నిర్ణయించినదు తీర్మానించారు.

రేపు బడ్జెటు డిమాండులపై వోటు చేయవలసిన స్థితిపుడు మంత్రులందరూ ప్రభుత్వానికి వోటు చేయాలని, అంతేకాని తటస్థంగా వుండడం, వ్యతిరేకంగా వోటు చేయడం పనికిరాదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

లచ్చన్నగారి అసమ్మతి

ఈ తీర్మానానికి లచ్చన్నగారు తమ వ్యతిరేకతను తెలిపారు. అయిన పటికీ మంత్రివర్గానికి ఒక అసమ్మతి పత్రాన్ని రాసి యిచ్చారు. మంత్రులు తీర్మానాన్ని ఇంగ్లీషులో చేస్తే లచ్చన్నగారు తమ అసమ్మతి పత్రాన్ని తెలుగులో సమర్పించారు.

ఆంధ్రశాశ్వత రాజధాని సమస్యపై 1953 డిసెంబరు 19 వ తేదీన అఖిలభారత కృషీకార్ లోక్‌పార్టీ వారు చేసిన తీర్మానాన్ని, డిసెంబరు 21 వ తేదీన తాను ముఖ్యమంత్రికి రాసిన జాబును చర్చించేందుకు మంత్రివర్గం సమావేశం అయింది కాబట్టి ఈ సమావేశంలో తనఅభిప్రాయాన్ని ప్రకటించవలసిన అవసరం ఉన్నదని శ్రీ లచ్చన్నగారు ఆ పత్రంలో పేర్కొన్నారు.

కిందటి ఆంధ్ర శాసనసభ సమావేశంలో ఆంధ్ర శాశ్వత రాజధాని సమస్యను నిర్ణయించడానికి అవకాశం లభించినప్పటికీ నిర్ణయం మేమీ జరుగకపోయిన ఈ సమావేశంలో ఆ సమస్యపై నిర్ణయం జరగాలని ఆయన ఆ పత్రంలో పేర్కొన్నారు.

బడ్జెటు డిమాండులలో రాజధాని భవన నిర్మాణాల పద్దుకూడా ఉన్నది కాబట్టి ముందు రాజధానిని స్థిరపరచడం జరిగి మీదటనే డిమాండులపై వోటు తీసుకోవడం న్యాయమవుతుంది. అలాంటి అవకాశం లేనప్పుడు అఖిలభారత కృషీకార్ లోక్‌పార్టీ వారి తీర్మానానుసారం తాను పనిచేయకపోవడం తప్పదని లచ్చన్నగారు వివరించారు.

ఏకే మంత్రివర్గంవారు చేసిన తీర్మానంలోనివాళులకు తాత్కాలికమాత్రం తాను వ్యతిరేకి కాదన్న విషయాన్ని ఆయన వ్యక్తపరచారు.

రాజీనామా ప్రతిపాదన

మంత్రివర్గం వారు లచ్చన్నగారి వైఖరిని బలపరిచి తీర్మానం చేశారు.

"లచ్చన్నగారి అసమ్మతి పత్రాన్ని మనలో బహిరంగ మీదటు మంత్రివర్గం ఈ విషయ తీర్మానాన్ని చేసింది:

"లచ్చన్నగారి పట్ల మంత్రివర్గం ఎంత సహృదయభావైఖరిని ప్రదర్శించినా ఆయన మంత్రివర్గంలో సభ్యుడైతూనూ కూడా మంత్రివర్గ నిర్ణయాలకు అఘాతం కలిగేలాగ ప్రవర్తిస్తున్నారు. కాబట్టి ఆయన కోరితీర్మానాల విషయంలో ప్రతిపక్షంతో చేతులు కలుపుకున్నారు. ఇటువంటి స్థితిలో మంత్రివర్గంలోని ఇతర సభ్యులు ఆయనతో కలిసి పనిచేయడం అసాధ్యమౌతున్నది. అందువల్ల ఆయనను రాజీనామా ఇమ్మని కోరడంతప్ప మంత్రివర్గానికి మరో గత్యంతరంలేదు."

రాజీనామా ఇవ్వడమో లేక తమ వైఖరిని మార్చుకోవడమో ఏదో ఒకటి నేడు కనీసం తన్నెండు గంటలలోగా లచ్చన్నగారు చెప్పుకోవాలని కూడా కోరారు. కాగా ఈ కోరిక ఉదయం ఈ కడువున పన్నెండు గంటలకు నుంచి మధ్యాహ్నం 2 గంటలకు పొడిగించారు.

మంత్రివర్గంవారు చేసిన ఈ తీర్మానాన్ని పురస్కరించుకొని లచ్చన్నగారు నేటి మధ్యాహ్నం రెండు గంటలకు తమ రాజీనామా పత్రాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారికి అందజేశారు.

గవర్నర్‌గారితో సంజీవరెడ్డిగారి భేటి

నేడు ఆంధ్ర ఉప ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డిగారు ఆంధ్ర గవర్నరు త్రివేదీని కలుసుకొన్నారు.

ఆయనతో లచ్చన్నగారి వైఖరిని గురించే మాట్లాడి వుంటారని తెలుస్తోంది.

మంత్రివర్గ అత్యవసర సమావేశం

లచ్చన్నగారి రాజీనామా వల్ల ఏర్పడిన నూతన పరిస్థితిని చర్చించడానికి ఆంధ్రమంత్రివర్గ సభ్యులు నేటి మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి అధ్యక్షతన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆంధ్ర ప్రభుత్వం తరుఫున తీర్మానం ప్రవేశపెట్టడం విధానాన్ని రేపు శాసనసభ సమావేశం అయినప్పుడు ఎగరయ్యే కోత తీర్మానానుగురించి చర్చిస్తారని తెలుస్తోంది.

లచ్చన్నగారి రాజీనామా, లోక్‌పార్టీ అనుసరించదగు విధానం మున్నగు విషయాలను వివరించడానికి లోక్‌పార్టీ నాయకులు శ్రీ రంగాగారు నేటి మధ్యాహ్నం ఒక పత్రికా గోష్ఠి జరిపారు.

అర్థికమంత్రి దేశముఖ్ - అస్ట్రేలియాలో జరుగనున్న కామన్ వెల్త్ ఆర్థికమంత్రుల సమావేశానికి తరలివెళ్లనున్నారు.

మావోకు కమ్యూనిస్టు మహాసభ జేజేలు

మధుర, జనవరి 3

చైనా ప్రజానాయకుడు మావోసేటుంగ్ నష్టపూర్తి సందర్భంలో తమ గాఢ అభిమానాన్ని వ్యక్తపరచుతూ, కమ్యూనిస్టుపార్టీ కృతీయ మహాసభ అభినందనలను తెలియజేసింది.

ఆయనకు తూర్పు జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్ అధ్యక్షుడు విల్హెల్మ్ పీక్ తరఫున 78 వ జన్మదిన సందర్భంలో అభినందనలను తెలియజేసింది.

తమగత తీర్మానంలో ఆస్ట్రేలియా, ఇండోనేషియా, ఫ్రాన్సు, జర్మనీల నుండి సోషలిస్టు ప్రతినిధులు తమకు రాసిలుపోకుండా విస్తృత ప్రజాభిప్రాయాన్ని తిరస్కరించినందుకు భారత ప్రభుత్వ చర్యను తీవ్రమైనదిగా ఖండించింది.

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సభ్యుడయిన యస్. వి. జోషీగారి కథనాలపర్వం చదివాయాడు. ఆయనకు జోహారులర్పిస్తూ తీవ్రమైన మహా తీర్మానం చేసింది.

రైలు ప్రమాదంలో

పదిమంది మరణం 40 మందికి గాయాలు

న్యూఢిల్లీ, జనవరి 4

ఫిరోజ్‌పూర్‌కు పోతున్న ప్యాసెంజర్ బండిలోని కొన్ని పెట్టెలు పట్టాలు తొలగిపోయి పడిపోయి నందున పదిమంది మరణించారు. నలభైమంది గాయపడ్డారు. తీవ్రగాయపడినవారు బండా పడ్డ ఇనాళ్ళ ఉదయం జరిగింది.

లక్ష్మణసింగ్ విడుదల

బ్రిటిష్‌గయానా నాయకుడు

జార్జిటౌన్, జనవరి 4

బ్రిటిషు గయానా గవర్నర్ ఆల్ఫ్రెడ్ కాస్టిల్, డిటెన్యూలుగా నున్న లక్ష్మణసింగ్ గారు గత అర్ధరాత్రి విడుదల చేశారు. మొత్తం డిటైన్ చేయబడిన అయిదుగురులో లక్ష్మణసింగ్ ఒకడు.

ఆక్టోబరు 1954 నేడు చట్టబద్ధంగా ఒక సభ జరిపాడనే నేరం లక్ష్మణ సింగ్‌పై వుంది. దాని తీర్పు ఇనాళ్ళ ఇస్తారు.

లచ్చన్నగారిచర్యకు లోక్‌పార్టీ అమోదం

పత్రికా గోష్ఠిలో రంగాగారి వివరణ

కర్నూలు, జనవరి 4

నిన్నరాత్రి ఆంధ్ర మంత్రివర్గంవారు చేసిన తీర్మానాన్ని నేడు కృషీకార్ లోక్‌పార్టీ కార్యవర్గంవారు చర్చించారు. అంతకు లచ్చన్నగారు రాజీనామా చేసినందుకు సంతోషం తెలియజేసింది.

అఖిలభారత కృషీకార్ లోక్‌పార్టీ కార్యవర్గంవారు చర్చించారు. అంతకు లచ్చన్నగారు రాజీనామా చేసినందుకు సంతోషం తెలియజేసింది.

లోక్‌పార్టీ నాయకులు శ్రీ రంగాగారు తదితరులు నేడు పత్రికా గోష్ఠిలో వివరిస్తూ, తాము రాజధాని సమస్యపై ప్రతిపక్షాలతోనూ, ప్రజాసంఘాలతోనూ జరిపిన రాయబారాలను పేర్కొన్నారు.

బడ్జెటు ప్రతిపాదనలు శాసన సభలో చర్చకు వచ్చినప్పుడు మా పక్షపు తీర్మానంలో పేర్కొనబడిన తమ స్వేచ్ఛ ఇస్తామని కోరింది అని ఆయన అన్నారు. రాజధాని శాశ్వత నిర్మాణాల పద్దుకు తమ పార్టీవారిచ్చిన కోత తీర్మానం విషయంలో వోట్లు తీసుకోవాలని తమ పార్టీవారు కోరకపోయినట్లు ఆయన ప్రకటించారు.

ప్రభుత్వం రాజీనామా యిచ్చేటట్లు చేయడం ఈ కోత తీర్మానాల ఉద్దేశం కాదనీ, రాజధానిని గుంటూరు-విజయవాడలకు మార్చడ విషయంలో కాసర సభ్యుల అభిప్రాయాన్ని నిర్ధారించడమే వాటి ప్రధాన ఉద్దేశమని రంగా అన్నారు.

పాకిస్తాన్ - అమెరికా సైనిక సంధిపై సమాలోచనలకు ప్రధాన మంత్రి అన్ని పార్టీల నాయకులను సమావేశ పర్చవలసిన హిందూమహాసభ అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు

పీపుల్సు పోగ్రెసివ్ పార్టీ నాయకుడు లక్ష్మణసింగ్‌ను గత అర్ధరాత్రి విడుదల చేశారు మొత్తం డిటైన్ చేయబడిన అయిదుగురులో లక్ష్మణసింగ్ ఒకడు.

దురాక్రమణ నుండి దేశ సంరక్షణ

ఒక సామ్రాజ్యవాదంపై ఆధారపడుతూ మరో సామ్రాజ్యవాదాన్నుండి రక్షణచేసుకోవడం అసాధ్యమని ప్రభుత్వానికి హెచ్చరిక

పాకిస్తాన్ - అమెరికా సైనిక ఒడంబడికపై భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభ తీర్మానం

మధుర, జనవరి 3

"ఒక సామ్రాజ్యవాదంపై ఆధారపడుతున్న దేశం మరొక సామ్రాజ్యవాదం చేసే దురాక్రమణనుండి సంరక్షణ చేసుకోవడం సాధ్యంకాని విషయము"ని భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభ ఒక తీర్మానం చేస్తూ ఇండియా ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

తమ దురాక్రమణ విధానానికి అండగా ఇండియా నిలబడేటట్లు చేసేందుకు అమెరికన్ సామ్రాజ్యవాదులు తెస్తున్న బలవంతమైన వొత్తిడిని ప్రతిఘటించేందుకు భారత ప్రజలంతా ఐక్యంగా బ్రహ్మాండమైన ఉద్యమాన్ని సాగించాలని ఆ తీర్మానంలో కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి చేసింది.

పాకిస్తాన్‌లో అమెరికా సైనికశిక్షణాలను స్థాపించేందుకు జరుగుతోన్న సైనిక ఒడంబడికవల్ల తన తీవ్రమైన ఆందోళనను కలిగిస్తూ ఇక్కడ జరుగుతున్న కమ్యూనిస్టుపార్టీ మహాసభ 800 మంది ప్రతినిధుల ఒక తీర్మానం చేసింది.

ఆ తీర్మానంలో ఇలా ఉంది:

పోయినేటు యుద్ధానికి సమీపంలో వైశాయుధాలతో ఇతర ప్రజాతంత్ర దేశాలచుట్టూ సైనిక కవచాన్ని నిర్మించడానికి ప్రపంచ యుద్ధానికి పూనుకున్న కుట్రలలో ఒక భాగంగానే అమెరికన్ యుద్ధోన్మాదులు పాకిస్తాన్‌తో ఈ మిలిటరీ ఒడంబడికను చేసుకొంటున్నారు. ఈ రకమైన సంధికి ఆమోదించడం మూలంగా పాకిస్తాన్ పాలకవర్గం అమెరికా యుద్ధోన్మాద కూటమి వర్గంలో కలిసిపోయి అనివార్యంగా తమ దేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకే గాక ఇతర దేశాల స్వాతంత్ర్యానికికూడ ప్రమాదం తెచ్చిపెడుతున్నది. ఇండియా చుట్టూ సైనిక కేంద్రాలను స్థాపించడం ద్వారా తమ కూటమిలో ఇడియూ దేశాలను పట్టిడి తీసుకొని రావడానికి అమెరికా పాలకవర్గం యత్నిస్తున్నది.

శాంతి శక్తులను మన ప్రభుత్వం బలపర్చాలి

కొరియాలో యుద్ధ విరమణకు ఇండియా నిర్వహించిన పాత్రకు, మహాసభ తన తీర్మానంలో హర్షాన్ని తెలిపింది. పాకిస్తాన్‌తో వ్యాపార సంబంధాలను తెగతెంపులు చేసుకోవడానికి నిరాకరించడమేగాక పాకిస్తాన్‌తో సైనికపోటీకి దిగడానికి నిరాకరించడంకూడా హర్షించదగిన విషయమని తీర్మానంలో పేర్కొనబడింది. ఈ సందర్భంలో కంబోడియా, లావోస్ నాయకత్వాన భారతప్రభుత్వం కొనసాగిస్తున్న విధానాన్ని ఇకముందుకూడా ఎలాంటి భయమందోళనలకు లేకుండా ఖచ్చితంగా అనుసరించి శాంతిశక్తుల బలాన్ని తోడ్పడాలని కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి చేసింది.

తీర్మానంలో ఇంకా యిలా ఉంది:

తమ దురాక్రమణ యుద్ధనిధానానికి అండగా ఇండియా నిలబెట్టేందుకు అమెరికా సామ్రాజ్యవాదులు తెస్తున్న వొత్తిడిని ఇండియా ప్రతిఘటించేందుకు భారతప్రజలంతా ఐక్యంగా బ్రహ్మాండమైన ఉద్యమాన్ని సాగించాలని కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థించుతోంది. అంతేకాదు, పాకిస్తాన్‌తో వర్తకవాణిజ్యాలను బంద్ చేయాలన్న నినాదానికి భారత ప్రజలంతా కూడా. ఎందువల్లనంటే అమెరికా - పాకిస్తాన్‌లలోని సామాన్య ప్రజలకు నష్టకరంగా పరిణమించుతుంది. హిందూ-ముస్లిమ్ మతధర్మ విశ్వాసాలను రెచ్చగొట్టి మతకలహాలలో పాకిస్తాన్ శత్రుదేశ యుద్ధదాహాన్ని సృష్టించే మతోన్మాద అభివృద్ధి విరోధులను ప్రభుత్వాలను ప్రజలు అరికట్టాలి.

దేశరక్షణలో కమ్యూనిస్టుపార్టీ సముచిత పాత్ర

పాకిస్తాన్-అమెరికా సైనికసంధివల్ల దేశశాంతికి, సర్వస్వాతంత్ర్యానికి భంగం కలిగించడమేగాక ప్రచ్ఛన్నయుద్ధాన్ని మనదేశ సరిహద్దులకు తెచ్చిపెడుతుంది. అందువలన భారతప్రజలు అలాంటిదురాక్రమణను విస్తృతంగా ప్రతిఘటించి తీరవలసి వుంటుంది. మన దేశరక్షణ కార్యక్రమంలో కమ్యూనిస్టుపార్టీ సముచిత పాత్రను నిర్వహించుతుంది

ఈ పరిస్థితులలో మన ప్రజలలో విస్తృత అవగాహన. ప్రజాతంత్ర శక్తుల కంటే ప్రజలు ఉన్నప్పుడే దేశాన్ని జయప్రదంగా సంరక్షించుకోవడానికి ప్రజలను సర్వతోముఖంగా సాధ్యపడుతుంది అంటేకాదు; ఒకవైపున మనదేశం ఒక సామ్రాజ్యవాదంపై ఆధారపడుతూ మరొక సామ్రాజ్యవాదాన్నుండి సంరక్షించుకోవడం సాధ్యంకాదు. అమెరికా సామ్రాజ్యవాదులతో ఏకం కావాలనే, అభివృద్ధి విరోధులను కుట్రలను భగ్నపరచాలనే కూడా కమ్యూనిస్టుపార్టీ ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తోంది.

పాకిస్తాన్‌తో సైనిక సంధికి అమెరికా దృఢనిశ్చయం

రష్యా దాడినుండి రక్షణ పేరిట పడమటి ఆసియాలో అమెరికన్ సైనిక ఎత్తుగడలు

వాషింగ్టన్, జనవరి 3

ఏమైనాసరే పాకిస్తాన్, ఇరాక్, సౌదీ అరేబియా దేశాలతో సైనిక సహకార ఒడంబడికలను చేసుకోవాలనే అమెరికా నిశ్చయించుకున్నదనీ, అందుకై సంప్రతింపులు చురుకుగా సాగిస్తున్నదనీ, రూఢిగా తెలుస్తోంది.

మధ్యప్రాచ్య దేశాలపైనాని, దక్షిణ ఆసియా దేశాలపైనాని సోవియట్ దండయాత్ర జరిపినట్లయితే, దానినుండి రక్షణకు ఈ ఒడంబడికలు అత్యవసరమని అమెరికా ప్రభుత్వం నిర్ణయించుకున్నదని తూరిపోర్టులకలన తెలుస్తోంది.

అమెరికా తలపెట్టిన 'మధ్య ప్రాచ్య మిలిటరీ కూటమి'లో బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులతోపాటు భాగస్వాములుగా ఉండేందుకు ఒప్పుకొంటే తప్ప, ఈ రంగంలోని ఏ దేశానికీ సహాయం చేయకూడదు అని అమెరికా ప్రభుత్వం మొన్న మొన్నటివరకు అనుకొంటూ వచ్చింది

ఇక వలా ఫ్రీమ్చుకు కూడా అంతేలేదని, 'మధ్యప్రాచ్య కూటమి' ఏర్పడే అవకాశాలు అంతగా లేవనీ, అమెరికన్ విదేశాంగ, సైనికశాఖలవారు అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది. అందువల్ల ఇరాక్‌తోనూ, సౌదీ అరేబియాతోనూ ఒక్కటి ఒక్కటి ఇతరత్రా ఒడంబడికలు చేసుకొని, వాటి సైనిక శక్తిని పెంపొందించడమే లాభకరమని నిర్ణయించి వున్నారని ఈ రిపోర్టులు తెలుపుతున్నాయి.

ఇరాక్‌లో అమెరికా పాలకవర్గానికి అత్యంత ఆప్తుడైన జనరల్ నూరీ అధికారంలోకి రాగానే, అదేతో ఇటువంటి ఒక బడికి ఒకటి ఇతరత్రా లాగింది అతి త్వరలోనే సౌదీ అరేబియాతోకూడా అటువంటి ఒడంబడికే జరుగగలదనుకుంటున్నారు.

1954 జనవరి 5 మంగళవారం
విజయ సంవత్సర
మార్గశిర బహుళ
అమావాస్య ఉ. 7-59
పూర్వాషాఢ రా. 6-25

విశాలాంధ్ర

5-1 54 మంగళవారం

పాక్-అమెరికా సైనికసంధి

భారత ప్రజల కర్తవ్యం

ఇటీవలతూర్పుబెంగాల్‌లో పాకిస్తాన్ ప్రధాని పాక్-అమెరికా సైనికసంధి విషయమై వెలిబుచ్చిన అభిప్రాయాలు పాకిస్తాన్ పరిపాలక వర్గాల ధోరణిలో మార్పులేదని స్పష్టం చేస్తున్నాయి. ప్రతి ప్రసంగంలోను తాను భారత-పాకిస్తాన్‌ల మైత్రినే వాంఛిస్తున్నాననీ, అమెరికాకు సైనిక స్థావరాలీయడం లేదనీ పాక్ ప్రధాని తెలియజేస్తున్నారు. కాని అమెరికా సైనిక సహాయం పొందే విషయాన్ని మాత్రం పాక్ ప్రధాని కాదనడంలేదు. పైగా ఇది తమ స్వీయ రక్షణకేననీ, దీని విషయమై భారత దేశంలో ఆందోళన జరగడం తమ స్వతంత్ర ప్రతిపత్తికి భంగకరమనీ, తమ విషయాలలో జోక్యం కల్గించుకోడం అనీ మహమ్మదాలీ అంటున్నారు. పాకిస్తాన్ అదరింపులకు, బెదరింపులకు లొంగదనీ అదిగట్టు సరుకు అనీ హెచ్చరిస్తున్నారు.

పాకిస్తాన్ ప్రధానికి నిజంగా భారతదేశంతో స్నేహ వాంఛ యున్నపుడు, దానితో "సరాక్రమణ సంధి"కి అర్థంతరం ఎందుకుంజాలో అర్థంకాదు. అదీగాక పాక్-అమెరికా సైనికసంధి పట్ల ఒక్క భారతదేశంలోనే ఆందోళన జరుగుతున్నదనడం వాస్తవం గాదు. పాకిస్తాన్‌లోనే అనేక ప్రజాతంత్ర సంస్థలు ఈ ఒడంబడిక పట్ల తీవ్రమైన అసమ్మతిని తెలియజేశాయి. పాకిస్తాన్ రాజ్యపురోభివృద్ధికే ఈ ఒడంబడిక గొడ్డలిపెట్టని తెలియజేశాయి. రోజు రోజుకూ పాకిస్తాన్‌లో పాక్-అమెరికా సైనిక సంధికి వ్యతిరేకంగా ఆందోళన పెంపొందుతూంది

పాకిస్తాన్ పరిసర దేశాలైన ఆఫ్‌గనిస్తాన్, ఇరాన్, అరబ్ దేశాలలో ప్రజాతంత్ర శక్తులు ఈ విషయమై నిరసన తెల్పుతున్నారు. ఆగ్నేయ ఆసియాలోని ఇతర దేశాలు కూడ ఆందోళన చెందుతున్నాయి. వాస్తవం ఇలా ఉండగా ఒక్క భారతదేశంలోనే ఈ ఆందోళన జరుగుతుందనడం పొరపాటు.

బహిరంగంగా ఉన్న పాకిస్తాన్, అమెరికా సాయంతో బలపడితే మీకింత దుగ్ధ ఎందుకు-అని పాకిస్తాన్ ప్రధాని ప్రశ్నించుతున్నారు. భారత-పాకిస్తాన్ ఖండానికే ఇది బలం అంటున్నారు ఇంతకంటె చెప్పుచున్న, ఆత్మవంచన మరొకటి వుండబోదు.

చరిత్ర అనుభవాన్ని బట్టి చూస్తే అమెరికాతో పొత్తు భస్మాసుర హస్తంలాటిది. ఇది పాకిస్తాన్ ప్రజల శ్రేయస్సుకే విరుద్ధం. పాకిస్తాన్‌లో సైనిక స్థావరాలు నిర్మించి, వేలాది పాకిస్తాన్ యువకులను తమ మారణ యుద్ధంలోకి రాయి సైనికులుగా ఉపయోగించుకోవాలని అమెరికా చూస్తోంది. పాక్-అమెరికా సైనికసంధి ఫలితంగా పాకిస్తాన్ తన ఆర్థిక విధానాన్ని యుద్ధ ప్రాతిపదికపై రూపొందించుకోవలసి వస్తుంది దీని మూలంగా పాకిస్తాన్ ప్రజలపై భారం మరింత ఇనుమడించుతుంది. పాకిస్తాన్ సిరిసంపదలన్నీ అమెరికా సైనికావసరాలకు ఉపయోగింప బడతాయి.

అందుచే పాకిస్తాన్ పరిపాలకులు తన దేశంలోను, తన పరిసర దేశాలలోను పాక్-అమెరికా సైనిక సంధివల్ల జరుగుతున్న ప్రతికూల ఆందోళన గమనించక ప్రమాదభరితమైన పంథాను అనుసరించితే వినాశం తప్పదు.

ఈ సందర్భంలో అమెరికా ఉపాధ్యక్షుడు నిక్సన్, సెనేటర్ నోలాండ్‌లాంటివాళ్ళి ప్రసంగాలు గమనించవలసి వుంది. భారత దేశ అభిప్రాయాన్ని లెక్క చేయనవసరం లేదనీ, తమ బలప్రదర్శన ద్వారా భారతదేశాన్ని లొంగదీయాలనీ పాకిస్తాన్‌కు సైనిక సహాయం తెలియజేస్తున్నారు. కాని అమెరికా సైనిక సహాయం పొందే విషయాన్ని మాత్రం పాక్ ప్రధాని కాదనడంలేదు. పైగా ఇది తమ స్వీయ రక్షణకేననీ, దీని విషయమై భారత దేశంలో ఆందోళన జరగడం తమ స్వతంత్ర ప్రతిపత్తికి భంగకరమనీ, తమ విషయాలలో జోక్యం కల్గించుకోడం అనీ మహమ్మదాలీ అంటున్నారు. పాకిస్తాన్ అదరింపులకు, బెదరింపులకు లొంగదనీ అదిగట్టు సరుకు అనీ హెచ్చరిస్తున్నారు.

పాకిస్తాన్ ప్రధానికి నిజంగా భారతదేశంతో స్నేహ వాంఛ యున్నపుడు, దానితో "సరాక్రమణ సంధి"కి అర్థంతరం ఎందుకుంజాలో అర్థంకాదు. అదీగాక పాక్-అమెరికా సైనికసంధి పట్ల ఒక్క భారతదేశంలోనే ఆందోళన జరుగుతున్నదనడం వాస్తవం గాదు. పాకిస్తాన్‌లోనే అనేక ప్రజాతంత్ర సంస్థలు ఈ ఒడంబడిక పట్ల తీవ్రమైన అసమ్మతిని తెలియజేశాయి. పాకిస్తాన్ రాజ్యపురోభివృద్ధికే ఈ ఒడంబడిక గొడ్డలిపెట్టని తెలియజేశాయి. రోజు రోజుకూ పాకిస్తాన్‌లో పాక్-అమెరికా సైనిక సంధికి వ్యతిరేకంగా ఆందోళన పెంపొందుతూంది

పాకిస్తాన్ పరిసర దేశాలైన ఆఫ్‌గనిస్తాన్, ఇరాన్, అరబ్ దేశాలలో ప్రజాతంత్ర శక్తులు ఈ విషయమై నిరసన తెల్పుతున్నారు. ఆగ్నేయ ఆసియాలోని ఇతర దేశాలు కూడ ఆందోళన చెందుతున్నాయి. వాస్తవం ఇలా ఉండగా ఒక్క భారతదేశంలోనే ఈ ఆందోళన జరుగుతుందనడం పొరపాటు.

బహిరంగంగా ఉన్న పాకిస్తాన్, అమెరికా సాయంతో బలపడితే మీకింత దుగ్ధ ఎందుకు-అని పాకిస్తాన్ ప్రధాని ప్రశ్నించుతున్నారు. భారత-పాకిస్తాన్ ఖండానికే ఇది బలం అంటున్నారు ఇంతకంటె చెప్పుచున్న, ఆత్మవంచన మరొకటి వుండబోదు.

చరిత్ర అనుభవాన్ని బట్టి చూస్తే అమెరికాతో పొత్తు భస్మాసుర హస్తంలాటిది. ఇది పాకిస్తాన్ ప్రజల శ్రేయస్సుకే విరుద్ధం. పాకిస్తాన్‌లో సైనిక స్థావరాలు నిర్మించి, వేలాది పాకిస్తాన్ యువకులను తమ మారణ యుద్ధంలోకి రాయి

రైతులు ఉపయోగిస్తేనే పరిశోధనలకు సాఫల్యం

ప్రభుత్వక్షేత్రాలలో పంటలు పెరిగినంత మాత్రాన కరువు నివారణకాదు

భారత విజ్ఞానవేత్తల మహాసభలో డా. బి. పి. పాల్

హైద్రాబాద్, జనవరి 3

"ఎరువులు ఉపయోగించడం, మంచి విత్తనాలను వేయడం వలన పంటలు పెరుగుతాయనేది రైతులకు నమ్మచూపాలి. రైతుకు సంబంధం లేకుండా కేవలం ప్రభుత్వ క్షేత్రాల పరిశోధనలలో ఎంతమంచి ఫలితాలను సంపాదించినా ఉపయోగంలేదు" అని డాక్టరు బి. పి. పాల్ భారత వైజ్ఞానిక మహాసభలో ఉపన్యసించారు.

సభధ్యక్షులవారు భారత వైజ్ఞానిక మహాసభలో వ్యవసాయ విజ్ఞానశాస్త్ర సభ అధ్యక్షులు డాక్టరు బి. పి. పాల్ ఉపన్యసిస్తూ ఇండియాలో గోధుమల సగటు పంట ఎకరానికి 680 పౌండులు మాత్రమేననీ, ప్రతంత దేశాలలోకల్లా ఇదే తక్కువ పంటనీ వివరిస్తూ ఇలా అన్నారు:

"ఈ తక్కువ పంటయే మన కరువుకు ప్రధానకారణం శాస్త్రవిజ్ఞానాన్ని ఉపయోగించి, యంత్రపరికరాల సహాయంతో ఎక్కువపంట పండించవచ్చు. కరువుబాధ తొలగించవచ్చు.

"తెగుళ్ళను నిరోధించి నిజవరుగల గోధుమ జాతిని అభివృద్ధి చేయడానికై దేశంలో అన్నివైపులా పరిశోధనాక్షేత్రాలు నడిపిస్తున్నారు. గోధుమలలో తేలవాలితేత్తిన బాగా ప్రచారంలోకి రావడం అవసరం. కాని, ఈ పరిశోధన అన్నీ ఇతరులకు ప్రభుత్వపు ఫారాలలోనే జరుగుతూ కావడం ఒక లోపం ఎరువులను ఉపయోగించడంలో పున్న లాభాలను రైతులకు బోధించాలి. దీని కోసం ప్రభుత్వం ఒక ప్రణాళికను వేసింది. ఎరువుల ప్రచారం చేయడానికి మూడు పథకాలు వేశారు పై దేశాలనుండి తెచ్చిన ఎరువుల్ని ఉపయోగించి పరిశోధనలు నడపడంకంటే దేశంలో ఎరికలోవున్న ఎరువుల్ని వుపయోగించి పంట పలితాలను పరిశీలించడం రెండో పద్ధతి ఇంక మూడోది విదేశాలనుంచే తెప్పించిన ఎరువుల్ని రైతులకు ఇచ్చి ఎరువు ఉపయోగించే పద్ధతులను నేర్పడం ఈ మూడు విధాలుగా ఎరువులను ప్రచారం చేయడానికి ప్రభుత్వం రెండు వేల ఉన్నలను కేటాయించారు.

"యంత్ర పరికరాలు ఉపయోగాన్ని కూడా ఎక్కువ చేయాలి దీనివలన ఖర్చులూ తగ్గుతాయి. పని సౌలభ్యమూ ఏర్పడుతుంది.

"మంచి రకాల విత్తనాలను కూడా రైతులకు పంపాలి వాటిని వృద్ధి పరచేటట్లు చేయాలి. మంచి విత్తనాలవలన పంట నూటికి పదిపదంతులు పెరిగినట్లు లెక్కలు కనబడుతున్నాయి. దీని కూడా కొంత సామ్యం కిటాయిస్తే ఆహారోత్పత్తి తప్పకుండా పెరుగుతుంది"

చైనా కళాసంస్కృతులపై భారతదేశ ప్రభావం

బొంబాయిలో చైనా ప్రతినిధివర్గ నాయకుని అభిభాషణ

బొంబాయి, జనవరి 3

"మేము అజంతా, ఎల్లోరా, ఎలిఫెంటా గుహాలు సందర్శించాము చైనా కళలు, సంస్కృతులపై భారతదేశ కళా, సంస్కృతులకు గల ప్రభావం ఇప్పుడు మాకు స్పష్టంగా కనబడుతున్నదనీ అని చైనా ప్రతినిధివర్గ నాయకుడు టిన్-సి-లింగ్ నేడిచట వెల్లడించాడు.

చైనా ప్రతినిధివర్గ గౌరవార్థం బొంబాయి మేయరు ఏర్పాటుచేసిన సన్మానసభలో మాట్లాడుతూ టిన్.సి. లింగ్ పైవిధంగా అన్నారు

ఇంకా ఇలా అన్నారు.

చైనా కళలపై ముఖ్యంగా శిల్పం, చిత్రలేఖనాలపై భారతదేశ ప్రభావం ఎంతకుంది చైనాలో కొన్నిప్రాంతాల మ్యూరల్ చిత్రాలు, శిల్పాలను పరికిస్తే భారత కళాకారుల పర్యవేక్షణ క్రింద అవి తయారైనట్లు బోధపడుతుంది మా సంచారంలో అజంతా, ఎల్లోరా ఎలిఫెంటా గుహాలు సందర్శించిన పిమ్మట ఈ విషయం మరింత స్పష్టంగా మాకుబోధపడింది. భారత-చైనాదేశాలమధ్య సంబంధాలు కళా సంస్కృతీరంగాలకుమాత్రమే పరిమితం కాలేదు. కాంతరకు శాస్త్రీయరంగంలోను, ఆర్థికరంగంలోను కూడా యీ సంబంధబాంధవ్యాలు విస్తరించాయి" అన్నారు

బొంబాయి మేయరు శ్రీ పి ఎ. డయాస్ తొలుదొల్త మాట్లాడుతూ భారత-చైనా సంబంధాలు శాంతి ప్రాతిపదికపైన పెందటినుండీ వుంటూ వచ్చాయనీ, బుద్ధునిద్వారా చైనా ప్రజలకు శాంతి, సౌహార్దసందేశాలను భారతదేశం అందజేసిందనీ, అన్నారు.

విశాఖ జిల్లాలో మైనర్ ఇరిగేషన్ స్కీములు

వెంటనే అమలుజరపాలని అగనంపూడి ఇరిగేషన్ సభ డిమాండు

అనకాపూడి, జనవరి 1

విశాఖజిల్లా పరవాడ సర్కిల్ పరిధిలో అగనంపూడి గ్రామంలో మైనర్ ఇరిగేషన్ సభ యిటీవల జరిగింది. కామనపల్లి శ్రీ పుళ్ళపూడి భద్రంగారు అధ్యక్షత వహించారు. పరిసర గ్రామాలనుండి 100 మందికి పైగా ప్రతినిధులు వచ్చారు

అధ్యక్షులు మాట్లాడుతూ ఆగ్రహంగా ఎంతో కనుకలబడిపున్న విశాఖజిల్లా ముఖ్యంగా పరవాడ సర్కిల్ పరిధిలో మైనర్ ఇరిగేషన్ స్కీములు అమలు జరిపి దుస్థితిని తొలగించడానికి ప్రభుత్వం పూనుకోవాలని అన్నారు

చర్చల అనంతరం కింద తీర్మానాలు ఆమోదించబడినాయి.

అనకాపల్లి ఆర్డీవో యున్న పొలములు మీది నీరును కూడ అదనపునీరు, మరుగునీరును ఆనపొలములు మరుపునీరారణకోసం ఉపయోగపడు పద్ధతిపై కాప్పాకి గేటుకి తూర్పుగా తాడిస్లీమను ప్రక్కగా పంటకాలువద్వివ్విలంకలపాలెం గోనుమెట్టనుండి ప్రారంభమయ్యే ఉప్పుగెడ్డను తీర్చాలి

విశాఖ తాలూకా కనితి పెద్దచెర్వు ద్వారా దిగువ యాకాని ఆయకట్టుకి అదనంగా పల్లంపాడుకు ఇవ్వ వినియోగపడుతుంది.

యిందువల్ల అనకాపల్లి పరవాడ ఫిర్కాలో రాజుపాలెం, తాడి, లంకలపాలెం, కేశుర్తి అగ్రహారం, అగనంపూడి, పినమడక అగ్రహారం, డొంకాడ, పెదమడక, కసింకోట గ్రామాల్లో పల్లపు పంటభూములు, విశాఖ తాలూకా కణితి ఫిర్కాలో కర్నాలవానిపాలెం, పెదగంట్యాడ, బాలచెరువు మక్కువ అక్కచెరువు సాలిక ఉపకరించే విధానంపై తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాన్ని పొందగల అవకాశముంది గౌరవ ప్రభుత్వం యీ స్కీములు విషయమై వెంటనే తగు ఏర్పాటుచేసి కొల్తలు, ఎస్టిమేట్స్ చేసి అమలు జరపడానికి పూనుకోవాలని కోరుతూ తీర్మానించారు

శాశ్వత జలధారములేని విశాఖజిల్లాలో అన్ని మైనరు యిరిగేషను పనులు పూర్తి చేయుటకు కనీసం 10 లక్షల రూపాయలు కేటాయించాలనీ ఋణ భాధలతోయున్న రైతాంగమును ఆదుకొనుటకు వెంటనే మారుటోరియమును ప్రకటించాలనీ కోరుతూ మరికొన్ని తీర్మానాలు చేశారు.

సంద్యాల-మహానంది మధ్య గ్రామాలకు విద్యుచ్ఛక్తి

సంద్యాల తాలూకా యువకుల వినతి

సంద్యాల, జనవరి 3

సంద్యాల మహానంది మధ్యనున్న గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయుటకు సిందనికోరుతూ సంద్యాలతాలూకా తిమ్మాపురం గ్రామ యువకులు ఇటీవల మహానందిక్షేత్రం వచ్చిన ఆంధ్ర అర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథం గారికి ఒక మెమొరాండం సమర్పించారు.

సంద్యాల నుండి మహానందికి మంచి రోడ్డు వేయాలని, తిమ్మాపురంలోని వైద్యశాలయానికి ప్రసూతి శిక్షణాశిబిరం కాకుండా కూడా నెలకొల్పాలని, అంబ్యులెన్సు కారు ఒకటి ఏర్పాటు చేయాలని, మాతృ ప్రాథమిక విద్యా విధానం రద్దుచేయాలని కూడా మెమొరాండంలో కోరారు. మంత్రిగారు సావధానంగా విని తన చేతనైనంతా చేస్తానని వాగ్దానం యిచ్చారు.

భారత విజ్ఞాన వేత్తల సభలో ప్రధాని నెహ్రూ

మానవజాతి విజ్ఞానశాస్త్రం సాధించిన అభివృద్ధిపథాల ననుసరించాలని విజ్ఞప్తి

హైద్రాబాద్, జనవరి 2

"మానవజాతి ఎదుట నేడు రెండు మార్గాలున్నాయి. ఒకటి సర్వతోముఖాభివృద్ధికి. ఒకటి సర్వవినాశానికి. మనం ఎన్నుకొనేది సర్వతోముఖాభివృద్ధికుపయోగించే మార్గాన్నే. అయినా కార్యరూపంలోకి వచ్చేసరికి దానిననుసరించడం లేదు. మన మనస్సులో పున్న భయాలు, ద్వేషాలే దానికి కారణం." అని పండిట్ నెహ్రూ హైద్రాబాద్‌లో జరుగుతున్న భారత వైజ్ఞానిక మహాసభను ప్రారంభిస్తూ ఉపన్యసించారు.

విశాలమయిన ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో అందంగా అలంకరించబడినవంకిరిలో నేడు 41 వ భారత వైజ్ఞానిక మహాసభను భారత ప్రధాని పండిట్ నెహ్రూ ప్రారంభోత్సవం జరిగింది.

ఈ మహాసభకు భారతదేశంలో అన్ని రాష్ట్రాలనుండి ముఖ్యప్రసిద్ధులయిన విజ్ఞాన శాస్త్రవేత్తలు హాజరయ్యారు సోవియటుయూనియన్, అమెరికా సంస్థానాలు, బ్రిటిష్ సంస్థానాలు కూడా ముఖ్యప్రసిద్ధ విజ్ఞాన వేత్తలు సభకు వచ్చారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బి. రామకృష్ణారావుగారు ప్రధానిని సభా ప్రారంభం చేయవలసిందిగా కోరుతూ ఇలా అన్నారు.

"పద్యకూ, జ్ఞానానికీ భేదం వున్నదని భారతదేశం ఏనాడో గుర్తించింది. విద్యకలవ కలగిన శక్తిని ఉపయోగించగలది జ్ఞానమే నని, విద్యకు పరమార్థం జ్ఞానమని మనం పూర్వులు విశ్వసిస్తున్నాము"

పండిట్ నెహ్రూ కీలక పైకి రాగానే అక్కడి ఏర్పాట్లను చూసి మండిపడ్డారు. వేదికపై అయిదు మైక్రోఫోన్‌లు అమర్చబడి వుండడం చూసి ఆయనకు చాల కోపం కలిగింది

"ఏమిటీ అలంకరణం. ఇదేమన్నా తమాషాయా?" అనిఅడుగుతూ ఆయన్ను ఏర్పాట్లపై విమర్శించారు. వెంటనే ఒక్క మైక్రోఫోన్ మాత్రం మిగిల్చి, మిగిలిన వన్నీ తొలగించారు అలిండియా రేడియోకి సంబంధించిన మరొక మైక్‌ను వుంచడానికి శ్రీ నెహ్రూ అనుమతించారు తరువాత శ్రీ నెహ్రూ తన ఉపన్యాసం ప్రారంభించారు.

శాస్త్ర జ్ఞానం: మానవ జాతి

"శాస్త్ర పరిశోధన ఫలితాలను మానవజాతి అభివృద్ధికి ఉపయోగ పరచడమే, శ్రద్ధాయుత మనుష్య నేడు విజ్ఞాన శాస్త్రవేత్తలను ఎదుర్కొంటూంది" అని పండిత నెహ్రూ చెప్తూ ఇలా అన్నారు:

"విజ్ఞాన శాస్త్రాలు అపకారకరాలా హెచ్చుగా వుంది. ఆశాస్త్రాల అభివృద్ధి చేసుకోవటం మనం ముందుకు పూనుకోవాలని కోర్తు తీర్మానించారు

శాశ్వత జలధారములేని విశాఖజిల్లాలో అన్ని మైనరు యిరిగేషను పనులు పూర్తి చేయుటకు కనీసం 10 లక్షల రూపాయలు కేటాయించాలనీ ఋణ భాధలతోయున్న రైతాంగమును ఆదుకొనుటకు వెంటనే మారుటోరియమును ప్రకటించాలనీ కోరుతూ మరికొన్ని తీర్మానాలు చేశారు.

పోలీసుల మద్దతుతో రౌడీల స్వేచ్ఛారాజ్యం

కానూరు అగ్రహారంలో జమీందారీ ఏజంట్లు దురాగతాలు

("విశాలాంధ్ర" విలేఖరి)

నిడదవోలు, జనవరి 3

ప. గో. జిల్లా కానూరు అగ్రహారం, పెండ్యాల లంక భూములనుండి రైతాంగాన్ని తొలగించుటకు జమీందారు గత రెండు సంవత్సరాలుగ కానూరు అగ్రహారంలో పోలీసు క్యాంపు పెట్టించాడు. ఈ పోలీసుల మద్దతుతో జమీందారీ ఏజంట్లు అక్కడి ప్రజలపై అనేక దురాగతాలు చేస్తున్నారు.

గతనెల 22 వ తేదీన కానూరు అగ్రహారం యెటికట్టు ప్రక్కనే ఒక రైతు చేలోవున్న గుంటలో మగ్గుడు నారజడులు చేతులకట్టుకొని కన్నుండగా జీపులో నరసింహారావు అనే డ్రైవరు గుత్తా నరసింహారావు అనే అతడు ఆ నారజడులను అడ్డగించి వరుసలు లాక్కొని చింపి తగులబెట్టాడు.

ఆదేరోజు రాత్రి పెండ్యాల గ్రామానికి చెందిన పల్లెలమూడి సూర్యాచార్యులు, రౌతు చెలమయ్య అనే యిద్దరు యువకులు మరో ఇద్దరు కుర్రవాళ్ళు కానూరు అగ్రహారంనుండి యెటికట్టుమీదుగా వస్తూ ఉండగా గుత్త నరసింహారావు, మరో నలుగురు కాడీలతో వచ్చి వారిని అడ్డగించి తుపాకి మడమతో కొట్టి లంకలోకి లాక్కుపెళ్లి ఆ రాత్రి అచ్చటే వుంచి మరుసాడు పొయింత్రం 4 గంటలకు నిడదవోలు పోలీసు స్టేషనుకు చేర్చారు. అప్పటినుండి ఆ మరుసాడు సాయంత్రం కుర్రవాళ్లిద్దర్ని కదలిపెట్టి సూర్యాచార్యులు, చెలమయ్య గార్లను కణుకు మేజస్ట్రేటు కోర్టుకు హాజరు పర్చారు. వీరిని నిడదవోలు తీసుకు వచ్చేటప్పుడు జమీందారు మనుష్యులు కొంత జొన్నకాడ పీకి కట్టుకు వచ్చి అతను ఆ పైయిద్దరే పీకితుండగా కట్టు తున్నట్లుగా రిపోర్టు నిచ్చారు. అక్కడ విధంగా వీరపై ఫార్జీ కేసులు దాఖలు చేయబోతున్నట్లుగా తెలుస్తోంది.

గత నెల 26 వ తేదీన కానూరు అగ్రహారాన్ని చెందిన యాదలపుల్లయ్య అనే అతని తల్లి చనిపోతే, ఆ కర్మాన్ని అనేక సంవత్సరాల నుండి వివాద భూమిగా కాపాడుకుంటున్న చోట అంత్యక్రియలు జరపుటకు తీసుకు వెళ్ళగా యీ గుత్తా నరసింహారావు మరికొంతమంది రౌడీలతో వచ్చి శవాన్ని యిచ్చుట పాతిపెట్టుటకు వీలు లేదు పొమ్మని కాపా బాధలు పెట్టాడు.

14 వ సెక్షన్‌ల రాజ్యం

ఇవన్నీ ఇలా జరుగుతుండగా నిడదవోలు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు, కొవ్వూరు సర్కిల్ యిన్‌స్పెక్టరు గార్లు పెండ్యాల, కానూరు, కానూరు అగ్రహారం గ్రామాలకు చెందిన 47 మందిపైన, 8 గ్రామాల ప్రజలపైన జనరల్ గానూ 144 వ సెక్షను అర్డర్లుపాండిజారీ చేశారు. ఇలా జరిగిన తరువాత జమీందారీ రౌడీలు ఆగడం మరీ యెక్కువై కానూరుఅగ్రహారం హరిజనులను రైతులను రెచ్చగొట్టుచూ మనుష్యులను గాని, దూడలను గాని గోదావరికి నీటికి పోనీయడంలేదు గ్రామంలో పేరే పాయి భానాలు లేకపోవటంచేత గట్టుప్రక్క పోరంబోకులోనే ప్రజలంతా కాలకృత్యాలు తీర్చుకోవాలి కాని నరసింహారావు వగైరాలు కాకులపేరుతో ప్రజలనెత్తురిని, ముఖ్యంగా స్త్రీలను అచ్చట బహిర్భూమికి పోకుండా చేస్తున్నారు అంతేకాకుండా ట్రాక్టర్ డ్రైవరు బలప్రయత్నంతో సత్యం ప్రదర్శనలు చేస్తూ గట్టుపై బడికూడా పోకూడదని బెదిరిస్తున్నాడు.

ఈ పరిస్థితులన్నీ చూసి ప్రజలలో భయభ్రాంతులేర్పడుతున్నాయి. ఈ పరిస్థితి సంతటినిగురించి పై అధికారులకు పిటీషన్లు పెడుతూ నిడదవోలు సబ్ ఇన్‌స్పెక్టరుద్వారా రాయబారంవెళ్లి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని, లంక భూములను పరిమ్మరించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

పిల్లలు ఎక్కువైనారనే బాధలేదు!

సోవియట్ ఆరోగ్యశాఖ మంత్రి అభిభాషణ

మదరాసు, జనవరి 2

"సోవియట్‌లో సంతానాన్ని పరిమితం చేసుకోవాలనే సమస్య లేనేలేదు. బోసినవ్వులతో ఒలకబోసే పసిపాపలను ఎంతఎక్కువ మందిని కంటె సోవియట్‌లో అంత గౌరవం" అని సోవియట్ ఆరోగ్యశాఖా మంత్రి మదామ్ కోవ్రిజినా ఇప్పుడు తెలియజేశారు

భారత ఆరోగ్యశాఖా మంత్రి శ్రీమతి అమృతకౌర్ ఆహ్వానంపై భారతదేశంలో పర్యటించుతూ మదామ్ కోవ్రిజినా ఇప్పుడు వచ్చారు.

ఆమె ఇంకా ఇలా అన్నారు.

పదిమంది కంటె ఎక్కువ పాపల్ని కన్న మహిళకు సోవియట్‌లో "పేరు మాత" అనే బిరుదు ఇస్తారు. ఒక బంగారు పతకం బహూకరిస్తారు. పిల్లల పెంపకానికి, తల్లిపోషణకు ప్రత్యేక వేతనాలు యిస్తారు. అందువేత పిల్లల్ని తక్కువ కనండి అని చెప్పవలసిన అగత్యం సోవియట్‌లో లేదు" అన్నారు

భారతదేశంలో వైద్యశాలలన్నిటిని ప్రభుత్వమే నడిపించటం శ్రేయోదాయకమని, తమ వేతనేతరశాఖలో భారత వైద్యులు ప్రజలకు సేవచేస్తున్నారని ఆమె అన్నారు.

మార్గాలున్నాయి ఒక దారినపడు స్తే మానవజాతి కనీ వినీ యెరగనంత అభివృద్ధి పొందుతుంది. మరోదారి సర్వ వినాశనానికి దారి తీస్తుంది. ఈరెండో దారిని ఎన్నుకోరు. అయినా కార్యరూపంలో అదేదారిని నడుస్తున్నాం. మనస్పూర్తిగా ఆమార్గాన మనంనడవకపోవచ్చు కాని మన మనస్సులు భయానహ్యలతో నిండివున్నాయి. వాటి మూలంగా రేపు సంవత్సరాలు మానవుడు చేసిన సాధనఫలితం జేతికి అంతదూరంలో కనబడుతూన్నప్పటికీ, దానిని అందుకోవడానికి బదులు మనం విశాలాన్ని అందుకొంటున్నాం.

మంచిమార్గాన్నే ఎన్నుకోవాలి

"ప్రపంచం యొక్క భవిష్యత్తును నిర్ణయించగల శక్తి అటు రాజకీయ నేతలకుగాని, ఇటు శాస్త్రజ్ఞులకుగాని లేదు కాని, ఇద్దరూకూడా అంత ఏమీ చేతగానివాళ్ళుకాదు వాడిద్దరూ కూడా మంచి ఉపకారం చేయగల సమర్థత వున్నవాళ్ళే అయితే కక్షటి వాళ్ళు మంచిమార్గాన్నే ఎన్నుకొనే లాగ చూడాలి."

తనకు పూర్వం ఉపన్యసించినవారు హైద్రాబాదు అనేక సంస్కృతుల సమాణమా అని చెప్పినదానిని ఉదాహరిస్తూ శ్రీ నెహ్రూ ఇలా అన్నారు;

"అసలు ఇండియాయే అటువంటిది. భారతదేశం కొత్త కొత్త ప్రవాహం వచ్చినప్పుడల్లా అంత కుటుంబంగా దాని పంచబడి పోతూండదు. ఎందరో మన దేశం వచ్చారు. వారిలక్షణాలు కొన్ని మన దేశానికి సంక్రమించుతూ వచ్చాయి. ఫలితంగా మనకు చిత్రమైన విజ్ఞానాలు సమ్మేళనంగా తయారయ్యాయి.

"అలాగా ఇప్పుడుకూడ దేశాన్ని, ప్రపంచాన్నీ ఎదుర్కొంటున్న మహత్తర సమస్యల్ని మరిచిపోయి, మంచి చిత్రంగా ఆలోచించేవారు లేకపోలేదు ఉన్నారు ఇప్పుడు హైద్రాబాదులో కూడా సంకుచిత ధోరణిలోనేగాని ఆలోచించలేని జనంవున్నారు. ఎవరికీ జరిగిన వారికు కాబట్టగు ఈ సంకుచిత బుద్ధిని, అల్పబుద్ధినీ విడనాడేటట్లుచేయగలసిన సమయం వచ్చింది కనీసం పుస్తకజ్ఞానాన్ని అనుభవాన్ని మనం ఉపయోగించుకోవాలి

"ప్రపంచానికీరోజు విస్తృత జ్ఞానం అత్యవసరం. ఎవరో ఒకరు దానిని సూపొందించాలి, లేకుంటే మనంతట్టు ధోరణులపడి, తప్పుమార్గాన్ని అనుసరించే ప్రమాదంవుంది.

విజ్ఞానం: విద్య

"మనం ఎక్కువ చదువుకున్న కొద్దీ మన జ్ఞానం సన్నగిల్లనంతేకాదా అ ఎన్తూంటుంది. జ్ఞానం, విద్య, అనేవి రెండూ వేరు. అవి ఒకదానికొకటి సహకరించవచ్చు కాని, రెండూ ఒక్కటే సూత్రం కాదు. ఒక వ్యక్తి తన కార్యరంగంలో ఉద్దండుడు కావచ్చు. కాని జ్ఞానం శూన్యంగా వుంటుంది మనం మ్యూనిచ్ విశ్వవిద్యాలయంలో విజ్ఞానాన్ని తుడిచిపెట్టి అతనికి కూడా యంత్రపత్తుగానే తయారు చేయడం మొదలుపెట్టే పరిస్థితులను చక్కబెట్టవలసిన సమయం వచ్చిందని పిస్తుంది అలాగని యంత్రాలను మూలబెట్టాలని చెప్పను. అది ఉచితమూ కాదు. సాధ్యమూకాదు మనం ప్రాముఖ్యత యివ్వవలసింది మనుష్యులకు దానికి మన

(మిగతా 8 వ పేజీలో)

కాలేజీలకు కూడా డిటెన్షన్ రద్దు ఉత్తరువు

ఇవ్వాలని రాష్ట్రవిద్యార్థిఫెడరేషన్ విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 4

ఈ సంవత్సరం నుండి హైస్కూళ్ళలో డిటెన్షన్ పద్ధతిని రద్దు చేస్తున్నట్లు విద్యాశాఖామంత్రి ప్రకటించారు. ఇది ఆంధ్ర విద్యార్థి వుద్యమానికి పెద్ద విజయం. అయితే కొంతమంది ప్రిన్సిపాల్సు ప్రభుత్వ సూచనను తోసిరాజని తమ కాలేజీల్లో ఈ పద్ధతిని అమలు పరుస్తూనే వున్నారు. అందుచేత ప్రభుత్వం, యూనివర్సిటీలలో కూడా ఏ రూపంలోనైనా డిటెన్షన్లు జరుగరాదని ఆదేశించాలి అని ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ సహాయ కార్యదర్శి శ్రీ సి. జగన్నాథంగారు నేడు విజ్ఞప్తి చేశారు.

వారివిధంగా ప్రకటించారు.

విద్యామంత్రిగారు విద్యార్థులను తమ విద్యాప్రమాణాలను పెంచుకోమని కోరారు. ప్రతివిద్యాభిమానివిద్యాప్రమాణాలు పెరగాలనే వాంఛించుకొందు. కాని విద్యాప్రమాణాలు పెరగటం ఒక్క విద్యార్థుల మీదనే ఆధారపడి లేదనేది మనం గుర్తించాలి. విద్యాప్రమాణం పెంపుకు ప్రభుత్వం కొన్ని తక్షణ చర్యలు తీసుకోవాలి అన్ని హైస్కూళ్ళలో కాలేజీలలో చాలినంతమంది అనుభవం గలిగిన ఉపాధ్యాయులను నియమించటం, లేబరేటరీ లైబ్రరీ సౌకర్యాలను పెంచటం, బోధనా పద్ధతిలో అభివృద్ధి తీసుకోవటం, విద్యార్థులలో ఆసక్తిని కల్గించేవిధంగా పాఠ్య ప్రణాళికలను సంస్కరించటం, బూజుపట్టిన పరీక్షావిధానంలో మార్పు గొనిరావటం, ఇన్జెట్లలో విద్యాశాఖకు యెక్కువ కేటాయించి ఉపాధ్యాయుల, పేద విద్యార్థుల ఆర్థిక దుస్థితిని తొలగించటం యీ చర్యల ద్వారానే విద్యాప్రమాణాల పెంపుదల సాధ్యమవుతుంది మంత్రిగారు గుర్తించి అందులకు తక్షణం పూనుకోవ్వండిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రభుత్వం ఈ దోహదమిచ్చినపుడు విద్యార్థులు కూడా యీ లక్ష్యసాధనకు తమ పాత్రను సముచితంగా నిర్వహించుకొంటారని స్పష్టపరుస్తున్నాను"

కమలాపురం తాలూకాలో యువకుల ఆటల పోటీలు

కమలాపురం, జనవరి 3

కమలాపురం తాలూకా తిప్పలూరు గ్రామ యువజన సంఘాధ్యక్షుల ఇటీవల ఆటలపోటీలు జరిగాయి చెడు గుడు పోటీలో బి. దేవసహాయంగారి టీము గెల్చింది. తరువాత పరుగు, లాంగ్ జంప్, కాడులాగుట మొదలైన పోటీలలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

తరువాత జరిగిన బహిరంగ సభలో శ్రీ ఆర్. చలమారెడ్డి, కె రూబేక్, తాలూకా వ్యవసాయకూలీ సంఘ కార్యదర్శి టి. ఆదామ్ గారలు యువకులు విద్య కృషిని అభినందించారు. పోటీలలో గెల్చిన వారికి బహుమతులు పంచుటతో సభ జయప్రదంగా ముగిసింది.

బట్టల వర్తక గుమాస్తాల సంఘ స్థాపన

విజయవాడ, జనవరి 3

విజయవాడ బట్టల వర్తక గుమాస్తాల కొత్తపుళ్ళ ఆవరణలో శ్రీ సి. యస్. సోమయాజులుగారి అధ్యక్షతన సమావేశమై విజయవాడ బట్టల వర్తక గుమాస్తాల సంఘాన్ని స్థాపించారు. సంఘ కార్యవర్గానికి శ్రీ గాడవర్తి రత్నయ్యగారు అధ్యక్షులుగా, మామిడి రామారావుగారు ఉపాధ్యక్షులుగా, వల్లూరి ఆంజనేయులుగారు కార్యదర్శిగా, మహమ్మద్ జఫరుల్లాగారు సహాయ కార్యదర్శిగా, కూర్మాల కామేశ్వరరావుగారు కోశాధికారిగా ఎన్నుకొన్నారు.

బుచ్చి-తురిమెర్లరోడ్డు

తురిమెర్ల, జనవరి 1

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా తురిమెర్ల గ్రామ పంచాయితీ బోర్డు వారు డిసెంబరు 25 వ తేదీన సమావేశమై ప్రభుత్వం బుచ్చి - తురిమెర్ల రోడ్డు నిమయమై దస్యాప్తజరిపి, పనులే రోడ్డుపనికి పెడర్లు పంపాలని, రోడ్డుపని ప్రారంభించాలని కోరుతూ తీర్మానించారు.

అనకాపల్లి తాలూకా విజయనగరం ఎస్టేటు గ్రామాలలో అక్రమజప్తులు ఆపుచేయించాలని అభ్యర్థన

అనకాపల్లి, జనవరి 2

విశాఖ జిల్లా అనకాపల్లి తాలూకా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ చిత్తం అప్పారావుగారు ఇలా ప్రకటిస్తున్నారు

అనకాపల్లి తాలూకాలో విజయనగరం ఎస్టేటుకు చెందిన గ్రామాలలో రిసెన్యూ, ఎస్టేటుఅధికారులయేకమై శిస్తు బకాయిలు, పోరంబోకుల ఆక్రమణల పేరుతో రైతులపై కేసులుపెట్టడం, కరువు వుంటే తక్కువచేయాల్సులను ఇప్పు చేయడం సాగిస్తున్నారు. రైతులకు నోటీసులు జారీచేయడంగాని, డిమాండు పంపడంగాని, కనీసం వ్యక్తిగా ఇవ్వడంగాని జరగటులేదు. అధికారుల తమ నిర్బంధితో ఇండ్లపైబడి విచ్చలవిడిగా జప్తులు సాగిస్తున్నారు.

దువ్వాడ, కె దుళ్ళ వరప, అనకంపూడి గ్రామాలకు కె ళ్ళి తాశీలుదారు పైవిధంగా అక్రమజప్తులు సాగించారు. కరణాల తప్పుడు రిపోర్టులను ఆధారంగా తీసుకొని రైతులపై అక్రమణ కేసులు బనాయించడం అధిక పెనాల్టీలు విధించడంకూడ జరుగుతుంది.

సవ్యమైన నీటి వనరులు లేకపంటలు పండీ పండక దుస్థితిలోనున్న రైతాంగంపై సాగిస్తున్న యీ అక్రమ జప్తులను ప్రభుత్వాధికారులు తోడ్కొని గమనించుకొని ఆపుదేయాలని కోరుతున్నాను.

పాక్-అమెరికన్ సైనికసంధి పట్ల విద్యార్థుల నిరసన

జనవరి 22 వ తేదీన ప్రదర్శనలకు అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ పిలుపు

లక్నో, జనవరి 2

పాక్ - అమెరికన్ సైనిక సంధి పట్ల నిరసన తెలుపుతూ దేశమంతటా జనవరి 22 వ తేదీన విద్యార్థులు సభలు ప్రదర్శనలు జరుపవలసిందిగా అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ నిర్ణయించింది.

అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ కౌన్సిల్ సమావేశం గత నెల ఆఖరి వారంలో ఇక్కడ జరిగినసందర్భంలో పై నిర్ణయం చేయబడింది

వివిధరాష్ట్ర బడ్జెట్‌లలో విద్యాభివృద్ధికి ఎక్కువ మొత్తాలు కేటాయించవలసిందిగా కోరుటకు ఫిబ్రవరి నాల్గవ తేదీన విద్యా కార్మిక దినోత్సవం జరుపుటకుకూడా కౌన్సిల్ నిర్ణయించింది.

ఫిబ్రవరి 21 వ తేదీన అంతర్జాతీయ విద్యార్థి సమాఖ్య, ప్రపంచ యువజన సమాఖ్యలతో బాటు తమను వ్యతిరేక దినోత్సవం జరపాలని, ఆ సందర్భంలో సమాలోచనలు చేసిన నిధిని బ్రిటిషు కయా వారు ప్రజల స్వాతంత్ర్యపోరాటానికి, భారత విద్యార్థులు, యువకుల సంక్షేమానికి యివ్వాలని నిర్ణయించబడింది.

నేపాల్‌లో భారత సేనలను ఉపసంహరించాలని, కూడా సమావేశంలో తీర్మానించారు.

కౌన్సిల్ సమావేశం అనంతరం జరిగిన పెద్ద సభలో, లోగడ బెంగాల్ విద్యార్థి నాయకుడుగా వుంటూ పార్లమెంటుకు ఇటీవలనే ఎన్నికైన శ్రీ సాధనగుప్త, అంతర్జాతీయ విద్యార్థి సమాఖ్య ప్రతినిధి ఆంధ్ర కైస్సా, నేపాల్ విద్యార్థి ప్రతినిధి ప్రచండ రాజ్ తమ తమ పాల్గొన్నారు.

పాలకొల్లు 11 వ వార్డు హరిజన పేట యువకులందరు సమావేశమై యువజన సంఘాన్ని స్థాపించుకొన్నారు. యువకులలో నిరక్షరాస్యత పోగొట్టుటకు రాత్రిపాఠశాల స్థాపించుటకు నిర్ణయించుకున్నారు.

పులివెందుల పంచాయితీ అధ్యక్షుని అరెస్టు:

ప్రొద్దుటూరు, జనవరి 2

కడపజిల్లా పులివెందుల పంచాయితీ బోర్డుఅధ్యక్షులుపి ఆంజనేయులుగారిని బ్యాంకుధనం అపహరణ నందర్భంలో సబ్‌యస్ స్పెక్టరు అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరిచారు తర్వాత ఆంజనేయులుగారు జామీను మీద విడుదలచేయబడ్డారు. పిరిపైన 409, 467, 477 ఎ. ఐ పి. సి క్రింద కేసుపెట్టినట్లు తెలుస్తోంది. (వి. ఓ)

కార్మిక సంఘాల ఐక్య సమావేశానికి ఆహ్వానం

హైద్రాబాద్‌ప్రభుత్వం, పోలీసు, యజమానుల దాడులపై నిరసనగా ఆరు కార్మికసంఘాల విజ్ఞప్తి

హైద్రాబాద్, జనవరి 3

ఏ కేంద్ర కార్మిక సంస్థకు అనుబంధించివున్నా కార్మిక సంఘాలన్నీ ప్రభుత్వం, పోలీసు, యజమానులు సాగిస్తున్న దాడులను ప్రతిఘటించే కార్యక్రమాన్ని నిర్ణయించుకొనేటందుకు సమావేశం కావాలని నేడు హైద్రాబాదులోని ఆరు కార్మిక సంఘాలు ఒక ఐక్య విజ్ఞాపన చేశాయి. సభ జనవరి 9, 10 తేదీలకు నిర్ణయించబడింది.

ప్రభుత్వము, పోలీసులు, యజమానులు సాగిస్తున్న దాడులను గురించి ఆలోచించి కార్యక్రమం చేపుకొనేటందుకై జనవరి 9, 10 తేదీలలో కార్మిక సంఘాల సమావేశాన్ని పిలుస్తూ ఆరు కార్మికసంఘాలు సంయుక్త ప్రకటన చేశాయి. ఈ ప్రకటనలో ప్రభుత్వం పోలీసులను యజమానులకు తోడుగా ఏలా వంపుతూందో, కేసులను ఏలా వదుపుతూందో, కరిక్రమలను మూసివేసి కార్మికులను నిరుద్యోగంతో అల్లాడి పోయేటట్లు చేసే యజమానులకు తోడు వస్తూందో వివరిస్తూ ఇల్లా విజ్ఞప్తి చేశారు.

"ఈ సమావేశ యొక్క ప్రాముఖ్యత గురించి చేరే చెప్పవక్కరలేదు. ప్రతిన ఘనమా పీలు చిక్కినంతమంది ప్రతినిధులను పంపించండి."

1 ఉద్యోగంనుంచి తీసివేయడం, బర్తరఫులు చేయడంకు నికారాదు.

2. ఫ్యాక్టరీలను మూసారాదు.

3. ప్రజాతంత్ర హక్కులను నెలకొల్పాలి.

4. అరెస్టు చేసిన కార్మికసంఘ కార్యకర్తలందరనూ విడుదల చేయాలి. వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలి. అనే సమస్యలను ముఖ్యముగా ఈ సభలో చర్చిస్తాము.

(1) సాబాద్ సిమెంటు ఫ్యాక్టరీ కార్మికసంఘం, (2) ఆస్బెస్టాస్ సిమెంటు ఫ్యాక్టరీ కార్మికసంఘం, (3) పాత బట్టలమిల్లు కార్మికసంఘం, (4) అఖిల హైద్రాబాద్ వ్యవసాయ శాఖ పనివారి సంఘం, (5) హైదరాబాద్ బ్రాంచ్ అని కార్మికసంఘం (హాట్టి), (6) పాత బట్టలమిల్లు కార్మిక సంఘము ఈ విజ్ఞప్తిని చేశాయి.

ముమ్మొనదాడి

బిర్లాల కంపెనీ సిర్పూరు సిల్కు ఫ్యాక్టరీలో 200 మందిని, కాగితపు మిల్లులో 100 మందిని పనుల నుండి తొలగించింది. సిల్కు ఫ్యాక్టరీలో మరో 700 మందిని, కాగితపు మిల్లులో మరో 1600 మందిని తొలగించేటందుకై పారిశ్రామిక కోర్టువారి అనుమతి సంపాదించే ఏర్పాట్లలో వున్నారు.

దీనిని వ్యతిరేకించిన కార్మికులపై పోలీసులు లాఠీ ఛార్జీలు, కాల్పులు జరిపారు. 144 వ సెక్షను ప్రయోగించారు 151మందిపై ప్రభుత్వం కేసులుపెట్టింది వారిని యజమానుల పనులనుంచి తొలగించారు.

హట్టి బంగారు గనులను మూసివేసి, యజమానులు కార్మిక సంఘాన్ని గుర్తింప నిరాకరించారు. పోలీసులు 847 మంది పనివారిపై కేసులుపెట్టి మాదుగెలు నుంచి కైళ్ళలో తూలి వుంచారు. దీనికి తోడు కంపెనీ బ్రిటిషు యజమానులు రమారమి 47 మందిని పనులనుంచి బర్తరఫుచేశారు.

తాజ్ గ్లాస్ ఫ్యాక్టరీ 200 మంది పనివారిని తొలగించి, తక్కువ వేతనాలకు నాగపూరు నుంచి పనివారిని తెచ్చారు. నూరుమందిపై కేసులు పెట్టారు. అల్వాన్ ఫ్యాక్టరీ కార్మికులను 172 మందిని తొలగిస్తున్నారు అస్బెస్టాస్ సిమెంట్ ఫ్యాక్టరీ 500 మంది నిరుద్యోగులను సృష్టిస్తూంది.

ఈ మధ్యనే పాతమిల్లులను మూయడానికి యజమానులు చేసిన ప్రయత్నాన్ని 18 0 మంది కార్మికులు ప్రతిఘటించి విజయం పొందారు.

కాని 600 మందిని పనినుంచి తొలగించి జీతాలు తగ్గిస్తామని యజమానులు ప్రకటించారు.

సాబాద్ సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు తమ కార్యకర్తలను 40 మందిని కంపెనీ బర్తరఫు చేసింది

సిటీ ఇంప్రూవ్‌మెంట్ బోర్డు వార్డు 500 మంది పనివారిని తొలగించారు బట్టకార్మికులు 270 మందిపై దొంగ కేసులు ఏర్పాట్లు సాగుతున్నాయి.

వీటి నన్నిటినీ వివరిస్తూ కర్తవ్యం నిర్ణయించు కోటందుకై కార్మిక సంఘాలు తమ ప్రతినిధులను తప్పక పంపాలని ఆ విజ్ఞప్తిలో కోరారు.

ప్రదాని నెహ్రూ

[2వ పేజీ తరువాయి]

కంటె ఎంతో భిన్నంగా రానుకునే మనుష్యుల ప్రవర్తన ఒక్కొక్కప్పుడు ఆశ్చర్యకరంగా వుంటుంది. వాళ్ళల్లో ఎంతో అసహ్యం పేరుకొని కనబడుతూంది. దౌర్జన్యాలకి తలపడతారు. భయంకర దౌర్జన్యాలు సాగించడానికి ఏర్పాట్లు చేస్తూంటారు. దాని ఫలితం ఎలా వుంటుందనే ఆలోచనే వారి కుండదు.

"నా మనస్సుకి తోచిన సమస్యలే మీ మనస్సుల్లో రేపిస్తూంటాయి. కాని మనలో ఎవ్వరం కూడా ఆ సమస్యలకు పరిష్కారమార్గం ఇవ్వలేము. మన మన రంగాలలో మనం తగు మెలకువతో ప్రవర్తిస్తే అందరం కలిసి ఒక మార్గాన్ని తయారుచేయవచ్చు. ఈ క్లిష్టసమస్యలలో నలుగురికి ఉపయోగించే పని ఒకటి చేయడం అసమర్థం సాధ్యమూ కూడా."

అధ్యక్షుడు హోరా హెచ్చరిక

తరువాత సభాధ్యక్షులు డాక్టరు సుందరలాల్ హోరా తమ అధ్యక్షోపన్యాసం వినిపించారు.

ఇతర పనివారందరికిలాగే శాస్త్రవేత్తలకుకూడా తగు వేతనాలిచ్చి, వారి మానసిక క్లేశాలను సాధ్యమైనంతలో తగ్గించాలని, అధ్యక్షులు శ్రీ హోరా తమ ఉపన్యాసంలో నొక్కి నొక్కి చెప్పారు.

"ఈ అణుబుహాయుగంలో జీవనానికి భౌతిక విజ్ఞానశాస్త్రాల అవసరం ఎంతో వుంది. అయితే జీవవిజ్ఞాన శాస్త్రాలను దూరంగా వుంచడానికి వీలులేదు. మన దేశంలో జీవవిజ్ఞానశాస్త్ర పరిశోధనల ఆవశ్యకత ఎంతో వుంది.

"భారతదేశం ఒక వ్యవసాయక దేశం. మన ఆహారసమస్య బ్రహ్మాండమైనది. మన దేశంలో అడవులూ, ఎడారులూ కూడా ఎక్కువే నీటిపారుదల సౌకర్యాలు తక్కువ. రాజస్థాన్ ఎడారి అంతకంతకు మనరాజధానిని ఒత్తుకొస్తూ వస్తూంది. దానినుంచి మనం అద్భుత శక్తిని తయారుచేయవచ్చు

"ప్రజలు దరిద్రస్థితిలో వున్నారు తగు తిండి లేదు. రోగాలు మందులు లేవు. ఇళ్ళు పడిపోతున్నవి. మనకి ప్రాథమిక విద్యనుంచి ఉన్నత విద్యవరకూ అన్నీ సమస్యలే మనకు బోలెడు మతాలు కులాలు, వర్ణాలు లెక్కలేనన్ని. పీటిఫలితంగా మనం ఎదుర్కొంటున్నవి అసంఖ్యాకమైన సమస్యలు అనంతం.

"నేడు సమాజంలో వున్న సమస్యలను చాలవరకు పరిష్కరించగలది విద్యా-విజ్ఞానాల అభివృద్ధిమాత్రమే."

—అని ఆయన తమ ఉపన్యాసంలో చెప్పారు.

ఉరుపేద కూలీ రైతులకు బంజరుభూమి పంపిణీ

ప్రభుత్వాదాయం పెరగడానికికూడ మార్గమని వూరిచెర్లసభలో శ్రీపుల్లారెడ్డి ఉద్ఘాటన

కర్నూలు, జనవరి 1

ఆంధ్రదేశంలో వున్న లక్షలాది ఎకరాల బంజరు భూములను నిరుపేద కూలీ రైతు ప్రజానీకానికి పంచిపెట్టినట్లయితే, ఆహారసమస్య పరిష్కారం కావడమే కాక, దాని ద్వారా ప్రభుత్వానికి ఆదాయం కూడ సమకూరుతుందని, వూరిచెర్లలో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ శాసన సభ్యులు శ్రీ చంద్ర పుల్లారెడ్డిగారు ఉద్ఘాటించారు.

కర్నూలుకు పశ్చిమాన్నుండి వూరిచెర్ల గ్రామంలో స్థానిక యువజన సంఘ యాజమాన్యాన బహిరంగసభ జరిగింది. కర్నూలుజిల్లా యువజన ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ యస్. కపూర్ గారు అధ్యక్షత వహించారు.

జిల్లా విద్యార్థి నాయకులు శ్రీ బి. కృష్ణారెడ్డిగారు సభను ప్రారంభించుతూ, ప్రభుత్వం ఇనికి మాలిన విద్యావిధానాన్ని అమలుపరచి విద్యాభివృద్ధికి మంగళం పాడుతున్నదని విమర్శించారు. తిరుపతిలో విశ్వవిద్యాలయం అనంతపురంలో పోస్టు గ్రాడ్యుయేట్సు కోర్సులు పెట్టేటట్లు అందరూ ఆందోళన చేయాలని కోరారు.

తర్వాత జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి కామన సభ్యులు అయిన శ్రీ చంద్ర పుల్లారెడ్డిగారు ఆంధ్రరాష్ట్ర శాంతాకాలిక బడ్జెటును గురించి ప్రస్తావించుతూ, ఆంధ్రదేశంలో xx84 లక్షల ఎకరాలు బంజరు భూమిని వ్యవసాయ కూలీలకు, రైతులకు ఇచ్చినట్లయితే ఆహారసమస్య తీరుతుందని, నిరుద్యోగ సమస్య కొంతవరకు నివారించవచ్చునని, ప్రభుత్వానికి అదాయంకూడా వస్తుందని చెప్పారు ప్రభుత్వ యంత్రాంగం తలబూనవు సమస్యగా వుందని, లోటు బడ్జెటును పూడ్చుటకు యీ ఖర్చు తగ్గించుకోవాలని నుడివారు. జమీందారులకిచ్చే నష్టపరిహారం రద్దు చేయడమో లేక వాయిదా వేయడమో సరియైనదని చెప్పారు.

సభాధ్యక్షులు శ్రీ యస్. కపూర్ గారు మాట్లాడుతూ లోటు బడ్జెటును ప్రవేశపెట్టి, వచ్చేసంవత్సరం లోటు పూడ్చాలనే మిషతో అవ్వలతోను, తన్నులతోను కుమిలిపోయే రైతాంగంపై అభివృద్ధి పన్నులలాంటి కొత్తపన్నులు వేయడానికి ఆంధ్ర ప్రభుత్వం యత్నాలు సాగిస్తున్నదని, దానిని ఆంధ్ర ప్రజలు వ్యతిరేకిస్తారని హెచ్చరించారు.

కర్నూలులో మరాపు వ్యాపారస్తులకు యిచ్చిన లక్షలాది అప్పు ప్రజలకు తోడ్పడదని, ఆడబ్బుతో కర్నూలులో కాలేజీ కట్టించి వున్నట్లయితే విద్యార్థులకు సీట్లు సమస్య కొంతవరకు పరిష్కారమయ్యేదని అన్నారు. ప్రభుత్వం ఇలాంటి ప్రతోపయోగకరమైన పనులు చేయడంలేదని తీవ్రంగా విమర్శించారు

కర్నూలుజిల్లాలో వున్న 6 లక్షల ఎకరాల బంజరు భూమిని సాగులోకి యిస్తే 1,20,000 రైతు - కూలీలకు

తుమ్మలోడు ఫారెస్టు భూముల తగాదా

కేసులు, వారంట్లు వెంటనే రద్దుచేయాలని అభ్యర్థన

గురజాల, జనవరి 1

తుమ్మలోడు ఫారెస్టు బంజరు వెంటనే సాగుకివ్వాలనీ, ఫారెస్టు ఆక్రమణ సందర్భంలో నిరుపేద ప్రజలపై మోపబడిన కేసులను వారంట్లను రద్దు చేయాలని కోరుతూ పల్నాడు తాలూకా శాసన సభ్యుడు శ్రీ కోలా మల్లారెడ్డి తాలూకా రైతు సంఘ కార్యదర్శి శ్రీ యం. నాగిరెడ్డిగారలు యిలా ప్రకటిస్తున్నారు.

తుమ్మలోడు ఫారెస్టులో సాగుకు అనుకూలంగా వున్న షుమారు 600 ఎకరముల భూమిని సాగుకు యివ్వకుండా తుమ్మలోడు వగైరా గ్రామాలలోనుండి, మల్లి మాదిగ మొదలగు పేద ప్రజలు షుమారు అయిదు సంవత్సరాలుగా పిటిషన్లు పంపుకోవటం, ప్రభుత్వంతద్వారా రాయబారాలు వెళ్ళటం జరిగింది. తీవ్ర ప్రయాంధోళన ఫలితంగా మద్రాసు ఫీల్డ్ కన్సర్వేటర్ గారు ఆర్. సి 22127/52 సి. హెచ్ 28-11-52 నంబరున సాగుకుమంజూరు చేస్తూ ఆర్డర్లు పంపియున్నారు. ఆ ఆర్డరులో గుంటూరుజిల్లా ఫారెస్టు ఆఫీసరుగారిని వెంటనే వెళ్ళి సాగుకు అనుకూలముగా వున్న భూములను ఫారెస్టునుండి విడగొట్టి పిటీషనుదార్లకు ఆహారపదార్థముల పైర్లు వేసుకొనుటకు యివ్వవలసినదిగా వుత్తరువులు యివ్వడం జరిగింది సదరు ఆర్డరును అమలు జరుపబడకపోగా, పైన తరుణం మించిపోయినప్పటికీ ఫారెస్టు డిపార్టుమెంటువారు భూమిని స్వాధీనపరచని కారణాన, నిషేధిత సంత్యంతరలేక డి 29 6 53 వ తేదీన ఫారెస్టులోనికి ప్రవేశించి తుమ్మలోడు, రుటాల, కాళ్ళకల్లు మొదలగు గ్రామ రైతు-కూలీలను శ్రీయతోసహా మొత్తం 95 మందిని అరెస్టుచేసి, వారిపై కేసులు నమోదు చేసినారు.

తర్వాత, మద్రాసు ప్రభుత్వానికి తిరిగి విజ్ఞప్తులు పంపియున్నారు సదరు పిటీషన్లమూలంగా ప్రభుత్వం 10 8 53 వ తేదీన 86895 /53-4 నెంబరు గల ఆర్డరులో మద్రాసు చీఫ్‌కన్సర్వేటరు గారిని కుమ్మిపద్ధతిపై భూమిని సాగుకు యివ్వవలసినదిగా కోరుతూ వుపదేశించారు. కాని ఈ ఆర్డరుకూడ అమలుజరుపబడి వుండలేదు.

కొండరు శాసనసభ్యులు వ్యవసాయశాఖ మంత్రిగారివద్దకు యీ విషయమై రాయబారం వెళ్ళగా, ఆక్రమణదారులపై గల వారంట్లను, కేసులను రద్దుచేసి, ప్రభుత్వ వుత్తరువులను పంపినామని, ఫారెస్టు బంజరు భూమిని పాసుకు యివ్వకలమని హామీ యిచ్చారు. కాని యింతవరకు కేసులు వారంట్లు కూడ రద్దు కాలేదు.

అనగనగ కూలీపై జీవించే యీ రైతు కూలీలు. వారిపై పెట్టబడిన కేసుల వాయిదాలకై ప్రతివారం కోర్టులకు హాజరు కావటం చాలకష్టతరమైన పని కాన ప్రభుత్వం వెంటనే వీరిపైగల కేసులను, వారంట్లను రద్దుచేసి, సదరు ఫారెస్టు బంజరు భూమిని పాసుకివ్వవలసినదిగా కోరుతున్నాం.

బాపట్ల

బాపట్లలో బాల గ్రంథాలయం ఇటీవల శ్రీ కేసూరి విశ్వనాథశర్మగారిచే ప్రారంభించబడింది. తెలుగు బాల రచయితలసంఘ కార్యదర్శి మద్దులూరి రామకృష్ణగారు ఈసందర్భంలో మాట్లాడుతూ పిల్లలకుఆదర్శపౌరులుగా తయారు చేయాలని అన్నారు.

పనులు దొరికి అర్థరడుపువస్తేకాని తిన గలరని, ప్రభుత్వం అందుకు పూనుకోవాలని కోరారు.

తీర్మానాలు

తర్వాత మద్యపాన నిషేధచట్టం రద్దుచేయాలని, నూతనప్రాథమికవిద్యా విధానాన్ని మార్చాలని, అప్పులపై మారిటోరియం ప్రకటించాలని, బంజరు భూములను పేదలకు పాసుకివ్వాలని, ప్రస్తుతం జేలంపేసిపద్ధతిని విరమించాలని సభలో తీర్మానాలు చేయబడినవి అమెరికా-పాకిస్థాన్ సైనిక ఒడంబడికను నిరసించుకూ, గయానా ప్రజాపోరాటాన్ని బలపరుస్తూ-బ్రిటిషు ప్రభుత్వ కుటిల రాజనీతజ్ఞతను ఖండించుతూ మరో మూడు తీర్మానాలు చేయబడినవి.

తర్వాత గార్లదేయపురం యువజన నాట్యమండలివారిచే "పాత్తందాను" నాటకం ప్రదర్శించబడింది.

సభకు చుట్టుపట్ల 8 గ్రామాలనుండి ప్రజలు హాజరయ్యారు.

రేడియో

జనవరి 6 బుధవారం

విజయవాడ (357.1 మీటర్లలో)

ఉదయము: 6-55 స్వాగతము; 7-0 (తె. వా); 7-15 మద్రాసు కలె; 8-30 మద్రాసు కలె, 8 0 (ఆం. వా); మధ్యాహ్నం: 12 30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; 1-0 మద్రాసు కలె, 1-30 గీత్; 1-40 (హిం. వా); 1-50 (తె. వా); 2 0 మద్రాసుకలె; 2-15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 4-0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు; రాత్రి: ప్రసారము. 5 30 ఎన్. సి హెచ్ కృష్ణమాచార్యులు: వయొలిన్; 6-0, సంగీత శిక్షణ; 6-15 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-20 కె ఎల్. సైగల్ ఘజలే; 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 గాన మంజరి; 7-45 మధ్యతరగతి పరిశ్రమల అభివృద్ధి: వ్యాపారయిక పరిశ్రమలు, ఎమ్. వారాయణరావు ప్రసంగము; 8-0 మద్రాసు కలె, 8-30 ప్రసంగం; 8-50 వయొలిన్; 9-0 (ఆం. వా); 9-15 భజన్; 9-30 నమస్తే.

మద్రాసు (బి) (270.8 మీటర్లలో)

ఉదయము: 6-55 స్వాగతము; 7-0 (తె. వా); 7-15 వాతావరణ సూచన ఉదయగానము; 7-30 వీణ; మధ్యాహ్నము: 12 0 కార్మికుల కార్యక్రమము; 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; 1-0 గీతమాలిక; 1-30 (ఆం. వా), 1-40 గీతమంజరి; 1-50 (తె వా); 2-0 గోటువాద్యం; 2-15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 4-0 ప్రాథమిక పాఠశాలవిద్యార్థులకు; 4-30 పాశ్చాత్య సంగీతం; సాయంత్రం: 5-30 సారంగి, 6-15 టి. చాదయ్య . వయొలిన్; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 జంత్రసమ్మేళనం; 7-45 కవిన్యాస జత్తు : పోతన, ప్రసంగము, 8-0 గ్రంథ మహాయుద్ధం (1954) రూపకము రచన : 'ఆరుద్ర'; 8-30 కె శంకరి అమ్మాళ్; 9-0 (ఆం. వా), 9-15 జేబులు; 9.45 గానకలహరి; 10-30 నమస్తే.

హైద్రాబాద్ (411.0 మీటర్లలో)

ఉదయము: 6-55 మంత్రభర్; 7-0 (తె. వా); 7 15 జయలక్ష్మి సంతానము; 7-45 భజన్; 8-0 (ఆం. వా); 8-15 (హిం వా); 8-30 ఖయాల్ మిక్షమిశోడి, తుమ్రి, మధ్యాహ్నం: 12-30 హాల్కీఫుల్కీగానే; 12-50 (తె. వా); 1-0 వేణువు; 1-10 గీత మంజరి, 1-30 రాగమధురి; 1-50 (తె. వా); సాయంత్రం: 5-30 శాస్త్రీయ సంగీతము, 6.20 'సాహితీ వాహిని'; 6-30 నాదస్వరం; 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ; 7-45 (ఆం. వా); 8-0 ఖయాల్ భూప్;

సాహితీ సమితి వార్తలు

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు కమిటీ విస్తృత సమావేశం లోగడ తెలియజేసినట్లు జనవరి 8 నుండి గాక 16, 17, 18, 19 తేదీలలో గన్నవరం తాలూకా ఆతుర్కూరు గ్రామంలో జరుగుతుందని కార్యదర్శి శ్రీ కొండపల్లి కోటేశ్వరయ్యగారు తెలియజేస్తున్నారు.

♦ ♦ ♦

గుంటూరులో సాహితీ ఆర్టు థియేటర్సవారి కృతియ వార్షికోత్సవ సందర్భంలో జనవరి 14, 15, 16, 17 తేదీలలో ఏకాంకిక నాటికా ప్రదర్శనాల పోటీ జరుగుతుంది.

♦ ♦ ♦

చిలకలూరిపేట రాఘవా మెమోరియల్ హైస్కూలు పునర్ అధ్వర్యాన్న జనవరి 26 నుండి 31 వ తేదీ వరకు నాటిక, నాటికల పోటీ జరుగుతుంది.

Latest Arrivals from China

Lin-Hu-Lan (Story of a China girl revolutionary)	0	8	0
Chu Yuan (Drama) Kno-Mo-Jo	0	10	0
Li-Sao and other poems	1	0	0
Women of China (June)	0	4	0
Works of Mao Tse-Tung			
A single spark can start a prairie fire	0	2	0
Mind the living conditions of the masses and attend to the methods of work	0	2	0
Why can China's Red Political Power Exist	0	2	0

Available at

Visalaandhra Publishing House,

Buckinghampet P. O. :: VIJAYAWADA—2

డిటెన్షన్లరద్దు ఉత్తరువు వెంటనే క్రింది అధికారులకు పంపాలి

విద్యాశాఖామంత్రికి విద్యార్థినాయకుల విజ్ఞప్తి

కర్నూలు, జనవరి 8

డిటెన్షన్ విధానం రద్దువరచినట్లు వెన్వెంటనే అన్ని హైస్కూళ్లకు ప్రభుత్వం ఉత్తరువులు పంపాలి అని కోరుతూ ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు శ్రీ పి. హెచ్. కోటిరెడ్డి, కర్నూలుజిల్లా విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు బి. కృష్ణారెడ్డిగార్లు ఒక సంయుక్తప్రకటనచేశారు.

వారి ప్రకటనలో యీ విధంగా ఉంది.

డిటెన్షన్ విధానం రద్దుచేయడానికి ఆంధ్రప్రభుత్వం నిర్ణయించిందని ఇటీవల విద్యాశాఖా మంత్రి ప్రకటించారు. విద్యార్థుల న్యాయమైన కోర్కెను ఇన్నాళ్లకైనా అంగీకరించినందుకు ఆంధ్ర విద్యార్థులందరు ప్రభుత్వాన్ని తప్పక అభినందిస్తారు

గడచిన మాసంలో ఆంధ్రలోని అన్ని హైస్కూళ్ళలో సెలెక్షన్ పరీక్షలు జరిగాయి. ఈ సంవత్సరం తప్పక డి

పాక్ అమెరికా సైనిక సంధి ప్రపంచయుద్ధానికి దారి

ప్రధాని జవాహర్లాల్ నెహ్రూ హెచ్చరిక: ఆసియాకే అరిష్టదాయకమని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 8

పాకిస్తానుకు అమెరికా చేసే సైనిక సహాయం ఆసియాకు అరిష్టదాయకం మాత్రమేకాక, ప్రపంచయుద్ధ సన్నాహాలలో పిడుగు ముందుకు వేసినట్లుకూడా కాగలదని భారత ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ నేడిక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

ఈ సైనిక సహాయం ముఖ్యప్రాధ్యాన్యతగల ఆగ్నేయాసియా దేశాల బలా బలాలను తారుమారు చేస్తుందని కూడా ఆయన అన్నారు.

ప్రధాని నెహ్రూ ఇలా ప్రసంగించారు:

పాకిస్తానుకు అమెరికావారు సైనిక సహాయం చేయడమే నిజమైతే, అది నిస్సంశయంగా ప్రపంచ యుద్ధానికి దోహదమే కాగలదు అది ప్రపంచ యుద్ధానికి దోహదం మాత్రమేకాదు, ఆ యుద్ధాన్ని మన ఇంటి మీదికే తెస్తుంది కూడా. ఇక ఆసియా అనుసరించదగు విధానాన్ని పట్టి చూస్తే ఈచర్య ఆసియాకు అరిష్టదాయకమైనదని స్పష్టతత్వము.

ఎక్కడనుంచో పాకిస్తానుకు సైనిక సహాయం అందుతోందని భారతదేశం భయపడ్డంలేదు.

భారతదేశం ఎప్పుడూ జాగరూకత వహించే వుంటుంది. కాగా ఈ సైనిక సహాయంలోగల ఆ తత్వాన్ని ప్రజలు గ్రహించాలని నేను కోరుతున్నాను.

భారతదేశం ఇటు పాకిస్తానుతోనూ అటు అమెరికాతోనూ కూడా స్నేహంగావుండ దలచుకొంది. పాక్ అమెరికా సైనిక సంధిని నేను ప్రస్తావిస్తున్నానంటే అది ఆ ఉభయదేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకొన్నట్లు కాదు. తమ చిత్తం వచ్చినట్లు చేసుకొనడానికి వారికలా హక్కువున్నదో నా అభిప్రాయాన్ని వెలిబుచ్చడానికి నాకూ అలాగే హక్కువుంది.

ఆయుధాల పోటీలో ఇండియా చేరదు

ఐతే ఈ సైనికసంధి విషయాల జోలికి నేనిప్పుడు పోదలచుకోనలేదు. కాగా నేను చెప్పదలచుకొన్న దొక్కటే అది పోటా పోటీలమీద సైనికబలాన్ని పెంచుకొనే పందెంలో చేరకూడదని

మన పాలిత కార్యకలాపాలకు అవరోధకంగా పెద్దపెద్ద తుపాకులు శతఘ్నులు, విమానాలు, ఆటంబాంబులు ధళాన్ని శక్తిని ధారపోసే ఈ ఆయుధాల పోటీలోచేరడం ప్రపంచాన్ని కంతటికీ చేటు. భారతదేశం అభివృద్ధిన తటిసిలవి, ఆశక్తినంతను తుపాకి, శతఘ్నుల ఉత్పత్తికి ధారపోయలేము. ఇంతకీ ఒక దేశబలానికి ఆ దేశ ఆర్థిక పరిస్థితులు గీటురాయిగాని ఆయుధ బలం కాదు అని నా నమ్మకం.

అయితే భారతదేశం తన రక్షణ బలాలకు చక్కని తర్ఫీదు యిచ్చి అప్రమత్తతతో వుండవలసిందే; ఏవైనా లోపాలుంటే వాటిని సవరించి పూర్వులోబలపరిచే; కాని ఈ కొత్త పరిణామాలను చూసి, హడలిపోయి ఆయుధాలకోసం ధనాన్ని మంచి నీళ్ళలా వెచ్చించడంమాత్రం తెలివి తక్కువతనం.

శాంతి పక్షంలోనే ఇండియా స్థానం

ఇతర దేశాలవారితో స్నేహం పెంపొందించుకొని శాంతికరమైన పాటు పడడమే మన అంతర్జాతీయ విధానం ప్రపంచవ్యవహారాలలో పెద్ద మార్పు తెచ్చేటంత బలం భారతదేశానికి లేదు మాట వాస్తవమే అయినప్పటికీ ఆ వున్న బలాన్నంతనీ శాంతిరక్షణకే వినియోగిస్తోంది.

కొంతకాలంగా నా నాటికి మన మాటకు విలువ హెచ్చుతోంది భారతదేశం పిరికివాడో వారికి కనో దేవుడే ఇప్పటి పరిస్థితుల మహిమలాగా వుదేవి. బహుశా ఈనాటికి ప్రపంచయుద్ధమే వచ్చివుండేదేమో! ఇలాగ ఒక్క భారతదేశమేకాక బర్మాలాంటి మన పొరుగు దేశాలు కూడా కొన్ని ప్రపంచ శాంతి సెలకొనడానికి తోడ్పడుతున్నాయి. అంతేకాక మనం ఇలాంటి విధానం అవలంబించి నప్పటికీ యుద్ధం సంభవించవచ్చును కాని అనాటికైనా మన మనుసరిస్తున్న విధాన ప్రభావాలు తెలిసికాక తప్పదు.

ఇతరదేశాలకన్న స్పష్టంగా, భారత విదేశాంగ విధానాన్ని పదేపదే ప్రకటిస్తూ వచ్చాం. నిజానికిది ఒక్కభారత దేశ విధానం మాత్రమే కాదు. అనేక ఆసియా, ఆఫ్రికా దేశాల విధానం కూడా ఇదే. ఇప్పుడే పాకిస్తాను సైనిక సహాయ వ్యవహారాలవల్ల ఆ విధాన ఆసియా విధానంలో కొన్ని మార్పులు కస్తాయి. అందుకనే ఈపాకిస్తాన్ అమెరికా సైనిక సంధిని ప్రతి ఘటనలు తప్పుతున్నాయి.

ఈ సైనికసంధిని ఒక్క భారత దేశమేగాక ఈజిప్టు మున్నగు అరబ్బు రాజ్యాలలోకూడా ఆసియా, ఆఫ్రికా దేశాలన్నీ విమర్శించాయి. ఈ సంధి వల్ల ఈ దేశాల బలాబలాన్నీ తారుమారు అవుతాయి, యుద్ధ ప్రమాదం హెచ్చుతుంది; అందుకనే ఈ దేశాల వారందరికీ పాక్ - అమెరికా సంధి కంటగింపుగా వుంది.

పాకిస్తాన్ ప్రధాని వింత వాదనకు జవాబు

సైనికంగా బలీయమైన పాకిస్తాన్ భారత దేశం మీదికి కబళ్ళ కండయాత్రలు సాగుతాయని శాపాదుతూంది. అని పాకిస్తాన్ ప్రధాని చేస్తున్న వాదన పూర్తిగా తప్పుడు వాదన. భారత పాకిస్తానుకు సంబంధించి సంతకరకు ఒక ఒప్పందం తుదరని అంశాలెన్నో ఉన్నాయి. కొన్నుకించలు మేర సమస్యలెన్నో వున్నాయి. ఏమైనప్పటికీ మనం పాకిస్తానువల్లు అనుసరించ తగు ఏకైక విధానం స్నేహవిధానమే అని నానమ్మకం. భారత పాకిస్తానులు మున్ముందు మిత్రదేశాలుగా వుండడం అవసరం కాబట్టి మన విధానాన్ని అవలంబిస్తున్నాం. అంతమాత్రాన మన ప్రధానసమస్యలను విడనాడు కొంటున్నాం అని భావించడం తగదు.

పాకిస్తాన్‌తో స్నేహంగా వుండటమే భారతదేశ ఆశయం. ఆర్థికంగా ఒకరికొకరు తోడ్పడవచ్చును. రాజకీయంగా ఒక సమైక్యకూటంగా ఏర్పడవచ్చును. ఎన్నివిధాల చూచినా ఉభయదేశాలూ కలిసి ఒకే విధంగా వ్యవహరించగలవనే అనిపిస్తోంది. పాకిస్తాన్ అలాగ అనుకుంటోందో లేదో చెప్పలేను కాని మన విధానం మాత్రం అచ్చంగా అదే. పాకిస్తానుప్రధానికూడ అలాంటిదే ఏదో కావాలనుకొంటున్నాడని నా నమ్మకం. అందుకనే నేనప్పుడు పాక్ అమెరికా సైనిక సంధినింతగా విమర్శిస్తున్నానంటే పాకిస్తాన్‌తో కజ్జా కొనితెచ్చుకోవాలని కాదు. ఈ సైనిక సంధి చాల పెద్ద సమస్య ఇది జరిగిన నాడు యుద్ధప్రమాదం ఇనుమడిస్తుందని నా అభిప్రాయం అందుకనే ఇంతలాగ వివరిస్తున్నాను.

విదేశ సైనిక సహాయం సుతరాం కూడదు

భారతదేశంకూడా ఇతరదేశాలనుంచి సైనిక సహాయాన్ని ఎందుకు పొందకూడదు అని కొంతమంది విమర్శిస్తున్నారు. కాని అలాగ చేస్తే పాకిస్తాను అనుసరించిన తప్పుడు దారినే మనము కూడా అనుసరించినట్లు అవుతుంది.

మనం స్వాతంత్ర్య పోరాటాలు జరిపినప్పుడు విదేశ సహాయాన్ని గురించి ఆలోచించలేదు. కావాలని ఎవరినీ అడగనూ లేదు. మనతోటి చిన్నరీతిని శాంతియుతంగా పోరాటం సాగించాం. మనం చేసినపని చాలా మంచిదేనని కొనక అనుకొన్నాం. మన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలన్నా సుస్థిరంలోంచి చిక్కులలోంచి బైటపడాలన్నా స్వాతంత్ర్య సమరకాలంలో మనం చేసుకొన్న పద్ధతులే మనకు శరణ్యం. మనం ఆ పద్ధతులకు మరి కొన్ని చేర్చవచ్చునేగాని మూలపద్ధతులు మాత్రం అవే

దృఢచిత్తం కావాలి చిన్న చిన్న పేచీలూ చీలను తదులుకొని ఒకరికొకరు సహకరించి కష్టపడాలి. భారతదేశాన్ని రక్షించడానికి అదొక్కటేమార్గం. అంతే కాని ఆ యుద్ధాలు పోరించే యీ విడ్డూరపు పోటీలో మనం పాల్గొంటూ?

భారతదేశం తాను నమ్మిన విషయాన్ని ధైర్యంగా చెప్పగలుగుతుంది. చీటికి మాటికి ఒకరిని యాచించదు. అందుకని మనమంటే ప్రపంచమంతా గౌరవిస్తోంది. భారతదేశం స్నేహాన్ని కోరుతుంది కాని ఆ స్నేహం కోసం తన ప్రధాన ప్రయోజనాలను మాత్రం విడనాడుకోలేదు. జాతికి బలాన్ని చేకూర్చు ప్రధాన విషయాలు ప్రజల గుణసంపత్తి, ఐక్యత కట్టుబడి పాటుపడే నైజం, కష్టాల్లో సైతం ఒకరికొకరు తోడునీడలై వుండే లక్షణం వీటివైపే మనం ఎక్కువ విశ్వాసం వుంచాలి.

భారత దేశాన్ని నిర్మించ వలసిన గురుతర భారం మనమీద వుంది. పాకిస్తాన్‌లోనో మరెక్కడో యుద్ధమన్నాహాలు జరుగుతున్నాయని చెప్పి ఇక్కడ మనదేశ నిర్మాణ కార్యక్రమాలను పక్కకు నెట్టలేమా? భారత దేశానికి చక్కని రక్షణనేర వుంటేగాని అసలు బలం సంఘీభావం. అందుకని సంఘీభావాన్నిదృష్టిలో వుంచుకొంటే మనదేశం త్వరితగతిని పురోగమించగలుగుతుంది.

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీకి ఎన్నుకోబడిన ఆంధ్ర నాయకులు

శ్రీ హనుమంతరావు శ్రీ బసవపున్నయ్య శ్రీ రావి నారాయణరెడ్డి శ్రీ ప్రసాదరావు

గమనిక: వీరుగాక శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావుగారుకూడా కేంద్రకమిటీ సభ్యుడుగా ఎన్నుకోబడ్డారు. శ్రీ సుందరయ్య, రాజేశ్వరరావుగార్లు తొమ్మిదిమందితో ఏర్పడిన భారత కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకత్వానికి ఎన్నుకోబడ్డారు.

అజయ ఘోష్ ప్రసంగం

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటి పరిస్థితి సమైక్యం కాశేక పోతున్నాయి.

అందుకనే కమ్యూనిస్టు పార్టీ మహాసభ అందరికీ సంబంధించిన ఈ ఉద్యమ కార్యక్రమంలో ప్రజలంతా ఐక్యకావాలన్న ప్రధాన కార్యక్రమాన్ని ప్రజలముందుంచింది. ప్రజల విశ్వాసాన్ని సంపూర్ణంగా ప్రతిబింబించగల ఏకైక పార్టీ నేడు దేశంలో లేదన్న విషయాన్ని వాస్తవికవాదులంగా కమ్యూనిస్టులం గ్రహించాం. అందుకలన ప్రజలయొక్క నిజమయిన ప్రయోజనాలను సాధించగలగాలంటే ప్రజా విశ్వాసాన్ని చూరగొన్న వివిధ ప్రజాతంత్ర పార్టీలతోకూడిన ఐక్య ప్రభుత్వస్థాపన అవసరమని కమ్యూనిస్టుపార్టీ మహాసభ నిర్ణయించింది అయితే కాంగ్రెసు ప్రభుత్వం పడిపోయేకరకు చేతులముడుచుకొని చేచి చూడటం ప్రజాతంత్రశక్తుల పనికాదు కార్మికుల, కిసానుల, విద్యార్థుల, చిన్న చిన్న దుకాణదారుల, పీడించబడుతున్న తరతర వర్గాలన్నింటి పోరాటాలను అభివృద్ధిచేయడమే ప్రజాతంత్ర శక్తుల ముందు నేడున్న తక్షణ కర్తవ్యం.

ఐక్యతకు నాందీ ప్రస్తావన

కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఐక్యం కావడానికి మొదటిమెట్టుగా తిరువాన్ కూర్-కొచ్చిన్ రాష్ట్రంలో కమ్యూనిస్టుపార్టీ ప్రజాసోషలిస్టుపార్టీలో చేసుకొన్న ఎన్నికల ఒడంబడిక సంగతి శ్రీ అజయకుమార్ ఘోష్ ఉదాహరణగా చూపెడుతూ ఇలా అన్నారు:

సోషలిస్టుపార్టీ తరికర ప్రజాతంత్ర పార్టీలతో కలసి పనిచేయడానికి ఇది నాంది ప్రస్తావన కాగలదని మేము ఆశించుతున్నాం. తిరువాన్‌కూర్ - కొచ్చిన్‌లోని ఎన్నికల ఒడంబడిక ఐక్యతకోసం సోషలిస్టుపార్టీ సభ్యులలో కొనసాగుతున్న గాఢ వాంఛకు ఒక ఉదాహరణ. అంతే కాదు; పార్టీ సామాన్య సభ్యుల ప్రతిపాదనలను త్రోసివేయడం పార్టీనాయకత్వానికి ఇంకెంత మాత్రం సాధ్యం కాదని కూడా ఇది తెలుపుతోంది

భారత కమ్యూనిస్టుపార్టీ మన దేశంలో ప్రజాతంత్ర కరమైనమార్పులు తీసుకొని రాకడానికి ప్రజలందరినీ ఐక్యంచేయడానికి కార్యక్రమం తీసుకొన్నది. ఈవిషయతను సాధించినదనతకాలం మన ప్రజల పరిస్థితి బాగుపడే అవకాశంలేదు. తదలక్ష్యసాధనంలో అన్ని వర్గాలప్రజల సంపూర్ణమైన అండదండ కలదని కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణమైన విశ్వాసంతోఉంది.

సభా ప్రారంభానికి ముందు శ్రీ పి. రామమూర్తి మహాసభలోఎన్నుకోబడిన పార్టీ కేంద్రకమిటీ సభ్యులందరినీ ప్రజలకు పరిచయం చేశారు.

హింసావాదం మాదికాదు సామ్రాజ్యవాదులది

అంతకుముందు బ్రిటిషు కమ్యూనిస్టు కార్యదర్శి హారీపాలిట్ మాట్లాడుతూ భారత ప్రజలకు బ్రిటిష్ కార్మికుల శుభాకాంక్షలను తెలియజేస్తూ యిలా ప్రసంగించారు:

హింసను ప్రేరేపించడం కమ్యూనిజంలోని ఒక భాగంగాదు. నిజమైన హింసావాదులు బ్రిటిషు, అమెరికన్, ఫ్రెంచి సామ్రాజ్యవాదులు. కారే ఈవాదులకుహింసాకాండను మలయా, ఆఫ్రికా, బ్రిటిషుగయానా, కొరియా, ఇండోచైనాలలో ఆచరణలోపెట్టి ప్రత్యక్షంగా చూపెడుతున్నారు.

బ్రిటిషు సామ్రాజ్యంలో కమ్యూనిస్టు రాజ్యం ఏర్పడనీయనని బ్రిటిషు కలనరాజ్యాల కార్యదర్శి ఆలివర్ లిటిల్‌టన్ చెప్పుకొంటున్నాడు. కమ్యూనిస్టు సిద్ధాంతాలు, కమ్యూనిస్టు కార్యాచరణ ప్రతి ఒక్క దేశంలోను ఉన్నాయి. వాటిని అడ్డగించడానికి ఆయన చేయగలిగింది శూన్యమని చెప్పవలసివుంది. చీకటిపోయి తగలబడ్డే విధంగా కమ్యూనిస్టుసిద్ధాంతాలు ఈ ప్రపంచంలో వ్యాపించడం తథ్యం. దానినిఆడ్డుకోవడంకు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు తరంకాదు. మలయా, బ్రిటిష్ గయానాల్లో కార్మిక కష్టములు బ్రిటిష్ సామ్రాజ్యవాదులను తరిమికొట్టి తీరతారు

ఆసియాలోని జాతీయ విముక్తి ఉద్యమాలను ఏ విదేశ సామ్రాజ్యం అణచలేదు.

బ్రిటిష్ పాలకవర్గాల దేశద్రోహం

అతనవాత హారీపాలిట్ బ్రిటిష్ కార్మికులను ప్రస్తావించి నేటి బ్రిటిషు పాలకులు అమెరికాదాసులవల్లనో సామ్రాజ్యదేశాన్ని అమ్మివేశారని తీవ్రంగా విమర్శించారు.

ఆయనింకా ఇలాఅన్నారు:

మా దేశవిధానం ఎలా వుండాలో నిర్ణయించుకొనే అధికారం నేడుమా దేశానికిలేదు. సైనిక, రాజకీయ, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన అన్నిసమస్యలను అమెరికాయే నిర్ణయించే పరిస్థితిఏర్పడింది.

అయితే భారత ప్రజలకు నేనొక హామీ యిస్తున్నాను. అదేమంటే, సోషలిస్టు దేశాలకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా అమెరికా సామ్రాజ్యవాదులు సాగించే యుద్ధంలో బ్రిటిషు కార్మికులు పాల్గొనరు. అందుకోసం వారు తమ ప్రాణాలను బలి నివ్వరు.

పాకిస్తాన్ ప్రజలకు పాలిట్ విజ్ఞప్తి

పాకిస్తాన్ ప్రజలకు పాలిట్ ఈ క్రింది విధంగా విజ్ఞప్తి చేశారు:

ఇరాన్ పరిస్థితులు ప్రమాదకరంగా పరిణమించకముందే అమెరికా వారికి మీ భూమిలో నిర్మాణ సైనిక, వాయు సైనిక కేంద్రాలకు తావులేదని స్పష్టం చేయండి. ఈమాత్రం చేసినా అది ప్రపంచ శాంతికి మీరుప్రధానంగా మీ దేశం కర్తవ్యాన్ని నెరవేర్చినవారు కాగలుగుతారు. అమెరికా సైనిక సహాయం స్వీకరించి బ్రిటన్, ఇటలీ, ఫ్రాన్సులు నేడు తమ రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ఎలా కోల్పోయాయో తెలుసుకోండి. ఆ దేశాల అనుభవం నేడు మీ ముందున్నది.

జనవైశాఖ శాంతికోసం జరిగే సంప్రతింపులలో తగినస్థానం ఇవ్వకంత కాలం నేటి ప్రధాన అంతర్జాతీయ సమస్యల పరిష్కారంకావడం సాధ్యం కాదని పాలిట్ పేర్కొన్నారు. జనవైశాఖ ప్రకటం గుర్తించే రోజు ఇంకెంతోదూరాన లేదనిఆశనన్నారు. శాంతిని సాధించుకునేందుకు ప్రయత్నిస్తున్న దేశాలకు వ్యతిరేకంగా అమెరికా సామ్రాజ్యవాదులు సాగించే యుద్ధంలో బ్రిటిషు కార్మికులు పాల్గొనరు. అందుకోసం వారు తమ ప్రాణాలను బలి నివ్వరు.

సింహళ కమ్యూనిస్టు నేత శుభాకాంక్షలు

సింహళ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి డాక్టర్ బిళకసిన్ సింహళ ప్రజల తరఫున భారత ప్రజలకు అభినందనలను తెలుపుతూ ఇలాప్రసంగించారు:

యుగయుగాలుగా భారత-సింహళ ప్రజలమధ్య నున్నహితమైన సాంస్కృతిక, చారిత్రక, మతసంబంధాలున్నాయి సింహళంలో స్థిరనివాస మేర్పరచుకొన్న మన మిలక్షల భారతీయులకు న్యాయమైన హక్కులు లభించేందుకు కమ్యూనిస్టుపార్టీ తదేకదీక్షతో కృషి చేయగలదని కాంగ్రెసు చేస్తున్నాం భారత కమ్యూనిస్టులతో చేతులు కలిపి సింహళ కమ్యూనిస్టులు ప్రపంచశాంతికి తమవంతు కర్తవ్యాన్ని నిర్వహించుతారు.

విశాఖపట్నం హాస్పిటల్ పనివారి బైఠాయింపు సమ్మె

పనివారిని ఆకస్మికంగా తొలగించినందున

["విశాలాంధ్ర" విలేఖరి]

విశాఖపట్నం, జనవరి 4

అధికారుల నిరంకుశ వైఖరివల్ల నిరసన తెలుపుతూ విశాఖపట్నంలోని కింగ్ జార్జి హాస్పిటల్ పనివారు సూపరిండెంటు ఆఫీసు ముందు నేడు బైఠాయింపు సమ్మె ప్రారంభించారు.

ఆకస్మికంగా యిద్దరు పనివారిని అధికారులు తొలగించటంతో ఈ విషాదము ప్రారంభమైంది. నర్సింగ్ అర్డర్లీ ఒకామెను, లాండ్రీ డోంకయ్యను హాస్పిటల్ స్టాండింగ్ ఆర్డర్లలో లేని పనిచేయమనమని అధికారులు హుకుం జారీచేశారు. స్టాండింగ్ ఆర్డర్లలో లేని పనులు చెప్పరాదని లోగడనుండి పని వారు ఆందోళన చేస్తున్నారు. ఈ సమస్యను సంఘాధ్యక్షులయిన కానన నర్సమ్మగారు శ్రీయుత వి. భద్రంగారు అధికారులకు తెలియజేశారు కూడా ఆంధ్ర ఆరోగ్యశాఖామంత్రి పరిశీలన యీ విషయం పంపబడింది ఇట్టి పరిస్థితులలో స్థానిక అధికారులు సమస్యయొక్క ప్రాధాన్యతను విస్మరించి, స్టాండింగ్ ఆర్డర్లలో లేనిపనులు చేయాలని హుకుం జారీచేసి పరిస్థితిని విషమింపజేశారు. చెప్పిన పని చేయలేదనే సాకును ఆధారం చేసుకుని పైఅధికారు పనివారిని తీసివేశారు

హాస్పిటల్ పనివారల సంఘసమావేశమై తమవు పరిష్కారం కోసం సూపరింటెండెంటు వద్దకు రాయబారం వెళ్ళుటకు నిశ్చయించారు

బరోడా, జనవరి 8

నేటి మధ్యాహ్నం ఇక్కడికి 25 మైళ్ళ దూరాన గల గణపతిపురం స్టేషనువద్ద ఒక గూడ్సు బ్యాసెంజరు పెట్టెలుగల రైలు కట్టాలు తప్పింది. తత్ఫలితంగా 8 మంది గాయాలు తగిలాయి. ఇరువురు మధ్యస్థితి కొంచెం ప్రమాదకరంగా వుంది. ఈ సమాచారం అందగానే రైల్వే అధికారులు హుటాహుటిన ప్రమాద స్థానానికి వెళ్ళారు.

ఫ్రెంచి మంత్రివర్గం

పారిస్, జనవరి 8

ఫ్రెంచి ప్రధాని జోసఫ్‌లానియల్ ఫ్రెంచి అధ్యక్షుడైన విన్సెంట్ ఆరియోల్‌కి నిన్న తన రాజీనామాను అందజేశాడు

కొత్త అధ్యక్షుని ఎన్నిక జరగనంతవరకు, అంతవరకుఉన్న ప్రధాని రాజీనామా ఇవ్వాలనే రివాజు మనుసరించే అతనలా చేశాడు. ఆరియోల్‌కు ఏడేళ్ళు గడువు పూర్తి కావడంతో మొన్న ఫ్రాన్సుకి కొత్తఅధ్యక్షుని ఎన్నిక జరిగింది. ఆఎన్నికలో రెనికోటీ గెలిచాడు. లానియల్ కూడా కొంతవరకు పోటీచేసి, కావలసిన మెజారిటీ రాకపోవడంతో, విరమించుకున్నాడు. రెనికోటీ ఇంకా అధికారం స్వీకారం చేయలేదు.

ఆరియోల్, కోటీతో సంప్రతించి లానియల్ రాజీనామాను స్వీకరించ నిరాకరించాడు. అతనిఇంకా ప్రధాని పదవిలో ఉండమన్నాడు.

ఆపైన లానియల్, ఆరియోల్‌కి మరొక జాబు రాస్తూ, బుధవారంనాడు ఫ్రెంచి పార్లమెంటు ప్రత్యేక సమావేశం జరపవలసిందిగా తాను కానవధ అధ్యక్షుని కోరానని, ఆ సమావేశంలో ఒక ముఖ్య ప్రకటన చేయదలిచానని తెలిపాడు.

ఆ పార్లమెంటు సమావేశంలో లానియల్ తనపట్ల విశ్వాస ప్రకటనను మరొకసారి కోరదలచు కున్నాడు అతను ఇంకా అధికారంలో ఉండేదీ లేనిదీ ఆపైనే తేలుతుంది.

అసమగ్రమైన రాష్ట్రం మహారాష్ట్రుల కష్టం

క్షత్రియ సమాజ వార్షికోత్సవాలలో శ్రీ గాడ్గిల్ హెచ్చరిక

బొంబాయి, జనవరి 8

"మహారాష్ట్రాన్ని విభజించి ఒక ముక్కను చేతిలో పెడితే మహారాష్ట్రి ప్రజలు సంతృప్తిపడరు," అని నేడు క్షత్రియ సమాజపు 60 వ వార్షికోత్సవాల అధ్యక్ష స్థానం నుంచి పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. వి. గాడ్గిల్ హెచ్చరించాడు.

ఆయన ఇంకా ఇల్లా అన్నారు:

"మనం ఐక్య మహారాష్ట్రి ఏర్పడాలని కోరుతున్నాం. బొంబాయి దానికి రాజధానిగా వుండాలి. ఈ సమస్యమీద కాదీ పాత్యంకాదు. ఈ సమస్యని సాధించడానికి అవసరమైనంత మందీ మార్బలం మనకుంది."

బొంబాయిని ప్రత్యేక రాష్ట్రంగా నిర్మించాలని అంటూన్న బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్ కె పాటిల్ వాదనలను ఖండిస్తూ శ్రీ గాడ్గిల్ ఇల్లా అన్నారు:

"బొంబాయిని ప్రత్యేక రాష్ట్రి చేయాలనడం మహారాష్ట్రుల కోరకనాలు. వారు తమరాష్ట్రాన్ని పాలించుకోగల శక్తిలేదని అనడం. కలకత్తాలేనిదీ, మద్రాసుకు అవసరంలేనిదీ ఈ ప్రత్యేకస్థితి బొంబాయి కెదుకు?

"బొంబాయినగర భవిష్యత్తును నిర్ణయించేటందుకై ప్రజాభిప్రాయం ఏల తీసుకోరాదు? బొంబాయిలోని మహారాష్ట్రులు ధనవంతులు కాకపోతే పోతచ్చు కాని, వారి జనసంఖ్య తక్కువగా లేదు.

"బొంబాయిని మహారాష్ట్రిలో చేర్చడంవలన అల్పసంఖ్యలో వున్న ఇతర భాషలవారికి నష్టం కలగదని హామీలు యిస్తున్నారు."

లావోస్‌లో యుద్ధ చర్యల ప్రజ్వలన

సైగాన్, జనవరి 8

మధ్యలావోస్‌లో, థాకెక్ నగరానికి దక్షిణాన యుద్ధచర్యలు నేడు ప్రజ్వలించాయి.

థాకెక్‌కు చాల దూరాన, ప్రజాసేవల ఆచూకీ తీయడానికి బయలుదేరిన ఒక ఫ్రెంచి సేనపై ప్రజా సైన్యదళాలుహఠాత్తుగా విరుచుకుపడి, చాల మందిని ఫ్రెంచి సైనికులను హతమార్చాయి.

"శత్రుసేనలకుకూడా నష్టాలుకలిగించి మాసేనలు వెనక్కు వచ్చాయి"ని ఫ్రెంచివారు చెప్పుకున్నారు.

థాకెక్ విజయం తీసుకున్నవాత, తిరిగి ప్రత్యక్షంగా యుద్ధచర్యలు జరగడం ఇదే మొదటిసారి.

ఇదే విధంగా ఇతర ప్రాంతాల్లో కూడా తమ ఆచూకీ తెలుసుకోడాని బయలుదేరిన ఫ్రెంచి కస్తీ సేనలు ప్రజాసేనలు ఈ దేశ దెబ్బతీశాయి.

లావోస్‌లోని ఫ్రెంచి సైనిక అధికారవర్గం రాజధాని వియంతియాన్‌లో సన్నద్ధ సమావేశమై, ప్రజాసేనలపై దాడికి తమ ప్లానులు తయారు చేసిందట. ఇదేగాక సైగాన్‌లో ఫ్రెంచి సర్వసేనాధిపతి హెన్రీ నవారే, ఫ్రెంచి రాయబారి మారిస్ డిజాన్‌లు ఆ సమావేశంలో పాల్గొన్నారు.

థాకెక్ నగరానికి దక్షిణాన ఈ చర్యలు జరిగినా, ఉత్తరాన ప్రజాసేనలు ప్రస్తుతానికి ఏలాంటివలనలేకుండా ఉన్నాయి. లావోస్‌లోని ప్రజాసేనలలో ముఖ్య భాగం ఉత్తరాన ఉన్నదనీ, రోజురోజుకీ దానికి అదనంగా ఆయుధాలు వచ్చి చేరుతున్నాయనీ ఫ్రెంచి అధికారులు రంగారంగా చెప్పుకుంటున్నారు. అటు నుంచి ఎప్పుడు ఏ ప్రళయం విరుచుకు పడుతుందో అని ఆందోళనతో ఉన్నారు

ఇదేసమయంలో అటు ఉత్తర వియత్నాంలో, ఎర్రనది డెల్టాలోని కోబాట్‌లు అనే చిన్న గ్రామంకోసం తీవ్ర పోరాటం సాగిందనీ, ఉభయ పక్షాలకు నష్టం కలిగిందనీ ఫ్రెంచి అధికారులు ప్రకటించారు.

ఉత్తర వియత్నాంలోనే, లావోస్ సరిహద్దు సమీపంలో ఉన్న దీన్‌బీన్‌ఫు దుర్గం వద్ద ఇటీవల రెండు ఫ్రెంచి పటాలాలకు ప్రజాసేనలు ముట్టడెట్టాయని వియత్‌మిన్ రేడియో తెలిపింది

ఉత్తరంజన్ రైలు ఇంజన్ కర్మాగారాన్నుండి నూతన ఇంజన్ వచ్చే వారం తయారై బయలుదేరుతుంది.

బజారు ధరలు

విజయవాడ, జనవరి 4

(మధ్యాహ్నం గం. 3-0)

బంగారం ధరలు

	రు. అ. పై.
వెండి: పాట్నా	82- 8-0
మూసా	82- 0-0
నవరసం	56-12-0
కాసి: 100 తులములు	152- 0-0
1 తులము	1- 8-6

ధాన్యం ధరలు

	పాత	కొత్త
24 నెంబరు	రు. 28- 0-0	22- 0-0
కంకణాలు	27- 0-0	21- 4-0
12 నెంబరు	24- 8-0	19-12-0
అక్కుళ్ళు	24- 4-0	19- 6-0
తమలు	23- 8-0	19- 4-0
కొణాపుటి	22-12-0	18-12-0

బియ్యం ధరలు

	పాత	కొత్త
24 నెంబరు	62- 0-0	
కంకణాలు	60- 0-0	
12 నెంబరు	52- 0-0	43-8-0
అక్కుళ్ళు	54- 0-0	43 8 0
తమలు	53- 0-0	42 8 0
కొణాపుటి	53- 0-0	42-8-0

అపరాలు

మినుములు 240 పౌ॥	49/-	50- 0-0
కందులు పాతది 80/-	కొత్త	28- 0-0
వల్ల పెసలు (మూంగి)		36- 0-0
కచ్చపెసలు (పెట్టని) 80 పౌ॥		38 8-0
పెసలు		48- 0-0
ఫలియాలు 90 పౌనులు		25- 0-0
ఉలవలు		36- 0-0
అనుదాలు	40/-	41- 0-0
కంచిశార		92- 8-0
,, (నిలేకి)		89- 0-0
బెల్లం మణుగు		5- 8-0
మిర్చి ,,		25/- 30/-
కేసు పెసరపప్పు 177 పౌ॥		59- 8-0
,, నూనె మణుగు		15- 8-0
,, కేక్ 160 పౌ॥		14- 8-0
కొబ్బరికాయలు 1000	178/-	174/-
పొలకొల్లని	190/-	195/-
కొబ్బరినూనె డబ్బా		38- 4-0
కళుపు పట్టి		285- 0-0
నంచులు 100		97- 0-0

నగరంలో సినిమాలు
5—1—54

శ్రీ ఈశ్వరమహాల్
పెంపుడు కొడుకు
ప్రసాద్, సావిత్రి, యస్.వి. రంగారావు
8 వ వారం రెండు ఆటలు

శ్రీమాయతనిమా
ప్రేమ లేఖలు (తెలుగు)
నర్గిస్, రాజకపూర్
2 వ వారం 3 ఆటలు

శేష మహాల్
రుమేల (హిందీ)
గీతాబాలి, భగవాన్, శశికళ
మూడు ఆటలు

శ్రీమాయాబజార్
'చంద్రహారం' చిత్రప్రదర్శన నందగ్రంథంలో ధియేటరు అలంకరణ చేసేందుకు యీరోజు ఆటలేవు.

రీజెంట్
రెండురోజులు మాత్రమే
AFRICAN QUEEN
ఆఫ్రికా రాణి
మూడు ఆటలు

ఉత్పత్తిదారులకు
స్వామీస్ కాస్ట్‌లీస్
బి ఆర్ యస్ ఇండస్ట్రీస్
కాకినాడ

దుర్గావిలాస్
మిలటరీ భోజనహోటల్
గవర్నరుపేట సెంటర్
విజయవాడ-2

సంపాదకులు, ముద్రాపకులు, ప్రచురణకర్త:—కాళ్ళకూరి కాళిదాసుగారు —; ముద్రణ స్వతంత్ర ప్రెస్ లిమిటెడ్ పక్షాన స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్ జగన్నాథపురం, విజయవాడ. సంపాదకవర్గం:—కాటంరాజు హనుమంతరావు [అధ్యక్ష